నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హనుమకొండ
మంగళవారం | డిసెంబర్ 17, 2024 | www.navatelangana.com

సమగ్ర శిశు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్
- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ మద్దతు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరం ఏకశిలా పార్క్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు 11 రోజుల నుండి వారి సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ వారి న్యాయమైన డిమాండ్లకు ఎస్ఎఫ్ఐ తరఫున మద్దతును ప్రకటించారు అనంతరం నిరసన చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానంలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పేస్కేల్ ఇవ్వాలని కోరుతూ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని వీరికి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ మద్దతు ఇస్తుందని అన్నారు. 18సంవత్సరాలుగా 19600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ వారిని రెగ్యులరైజ్ చేయకపోవడం అంతేకాకుండా కాంగ్రెస్ మేనిఫెస్టోలో వారిని రెగ్యులర్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారు సమ్మె చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు 18ఏళ్లగా వారు తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారు. కాబట్టి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి వేతనం పెంచాలన్నారు. జిల్లాస్థాయిలో ఏపీవో సిస్టంఅనలిస్టు టెక్నికల్ పర్సనల్ ఆపరేటర్లు డిఎంఎంటి మెసెంజర్లు అదేవిధంగా మండల స్థాయిలో ఎమ్మెల్యే కో-ఆర్డినేటర్లు డాటా ఎంట్రీ ఆపరేటర్లు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సిఆర్పిలుగా పాఠశాల స్థాయిలో ఎన్నో ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న వారందరికీ రెగ్యులరైజ్ చేయాలని అదేవిధంగా ప్రభుత్వమే ప్రైవేటు వ్యవస్థలాగా ఉద్యోగుల శ్రమను దోపిడీ చేయడం సిగ్గుచేటని వారికి ఆరోగ్య కార్డులో మహిళలకు ప్రసూతి సెలవులు జీవిత బీమా ఇవ్వాలని అన్నారు.

వీటన్నిటి సమస్యలపైన ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోకపోవడంతో వారు నిరవధిక సమ్మెకు దిగి ఆందోళన చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఇప్పటికైనా బి ఆర్ ఎస్ ప్రభుత్వం వలే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి వారు కోరుతున్నటువంటి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని అన్నారు లేని ఎడల వారికి అండగా ఎస్ఎఫ్ఐ నిలిచి పెద్దఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- కాకతీయ యూనివర్శిటీ వీసీ ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



యువత, విద్యార్థుల మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి దగ్గరగా ఉండాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షుడు నీరటి రాంప్రసాద్‌పటేల్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రూపొందించిన జంగ్‌సైరన్ వాల్ పోస్టర్లను వీసీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ నాయకులు నరేష్, హత్తిరామ్, అఖిల్, సూర్య కుమార్, రూప్‌సింగ్, ప్రశాంత్, సంధ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సేవారత్న జాతీయ అవార్డు అందుకున్న రాజేందర్

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గట్లకానీపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి రాజేందర్ న్యూఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ అందజేసిన సేవారత్న జాతీయ అవార్డును జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. కేటీపీపీలో ఆర్టిజన్ కార్మికుడిగా పనిచేస్తున్న రాజేందర్ నిరుపేద అయినప్పటికీ స్పందించే గుణం ఉండడంతో నిరుపేదలకు తోటి వారికి సహకారంతో ఆర్థిక తోడ్పాటు అందించడంతో అతని సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ సంస్థ సేవారత్న జాతీయ అవార్డును అందజేసింది. అవార్డుగ్రహిత రాజేందర్‌ను మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, కో-ఆప్షన్ సభ్యులు గుర్రంఅశోక్, మాజీ ఎంపీటీసీ బత్తిని రజని సత్యనారాయణ, విక్టరీయూత్ అధ్యక్షులు బొమ్మకంటి శ్రీకాంత్, సురేష్, భరత్, నాగరాజు, నరేష్, రాజాసాంబయ్య, సదయ్య తదితరులు అభినందించారు.

క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే మంచి భవిష్యత్

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని హనుమకొండ చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. సోమవారం హసన్ పర్తి కేజీబీవీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దామోదర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి సీరియస్‌గా ఆలోచించినపుడే ఏమిచేయాలనే కర్తవ్యం బోధపడుతుందని తెలిపారు. అట్టడుగు వర్గాల నుంచి విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలతో, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. ప్రధానంగా విద్యపై దృష్టిపెడుతూ క్రమశిక్షణ, మంచినడవడికతో కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఉత్తమ అలవాట్లు కలిగిఉండాలని తెలిపారు. సచ్ఛీలతో తల్లిదండ్రులు, వయోవృద్ధులు, గురువులు, పెద్దలను గౌరవించాలని పేర్కొన్నారు. విద్యతోపాటు వినయం, వివేకం, దేశభక్తిని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని రిటైర్డ్ లెక్చరర్ జనార్థన్ సూచించారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగందర్, సంస్థ సభ్యులు మార్క రవీందర్ గౌడ్, తాడూరి లక్ష్మీనారాయణ, వర్దెల్లి మలహాల్‌రావు, టి.హెలెన్, బి.మమత, డి.అరుణ మమత తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దామెర



చిన్ననాటి మిత్రుడు ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన మన్నెం అనంతరెడ్డి ఇటీవల మృతి చెందగా ఇదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్సై తాటికొండ లక్ష్మీనారాయణ విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి రామేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎంసీపీఐ(యు) హనుమ కొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి అన్నారు. సోమవారం ఎంసీపీఐ(యు), అఖిల భారత కార్మిక సంఘాల కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి, ఏఐసిటియు జిల్లా కన్వీనర్ మొగిలి శ్రీనివాసరావు, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, నీల రవీందర్, కర్ర రాజిరెడ్డి, మంద భద్రయ్య, సంపత్, ఇందు, మొగిలి అనిల్, గోనెల గోపాల్, జ్యోతి ,రమేష్ ,నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పత్తిపాకలో నారికేలీ మహా పడిపూజ

శాయంపేట : మండలంలోని పత్తిపాక పున్నం సాంబయ్య స్వగృహంలో సోమవారం 18వ నారీకేలి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడునూతుల నిశిధర్‌రెడ్డి, రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి రామకష్ణ, వనం దేవరాజ్, ఎర్ర రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి : సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదలాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు హెచ్చరించారు .సోమవారం హసన్ పర్తి పోలీస్‌స్టేషన్‌లో 16మంది రౌడీ షీటర్లకు సిఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రౌడి షీటర్లు ఎలాంటి భూదందాలకు పాల్పడితే, సెటిల్‌మెంట్లు చేసినా క్రిమినల్ చర్యలు నమోదు చేస్తామని అన్నారు. గ్రామాలలో ఇరు వర్గాల మధ్య నెలకొన్న తగాదాలఆసరాతో తలదూర్చి సెటల్మెంట్ చేసినట్టు తెలిస్తే పీడియాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. భూతగాదాలు, కుటుంబ తగాదాలలో తల దూర్చవద్దని పేర్కొన్నారు.అలాగే ఎలాంటి నేర కార్యాపాలకు పాల్పడవద్దని సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని సూచించారు. ఇప్పటికైనా రౌడీ షీటర్లు తమ పద్ధతిని మార్చుకొని, తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై శీలం రవికుమార్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాబోయే మూడేళ్లలో సమగ్రాభివృద్ధి కోసం పోరాటాలు



- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి నిధులివ్వాలి
- గుడిసెవాసులకు పట్టాలివ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాబోయే మూడేళ్లలో హన్మకొండ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాటం చేయనున్నట్లు హన్మకొండ జిల్లా సీపీఐ(ఎం) నూతనంగా ఎన్నికైన కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం హన్మకొండలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14,15 తేదీల్లో హసన్‌పర్తిలో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా రెండో మహాసభలో చేసిన 17 తీర్మానాలను ఆయన వివరించారు. ఈ తీర్మానాలపై రానున్న మూడేళ్లలో పార్టీ పోరాటం నిర్వహించనుందని తెలిపారు. హనుమకొండ జిల్లాను సమగ్రంగా అన్నిరంగాల్లో అభివృద్ధిచేయడానికి, వరంగల్- హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక క్రికెట్ స్టేడియం నిర్మించాలన్నారు. రింగ్‌రోడ్డును సత్వరమే పూర్తి చేయాలన్నారు. మడికొండలో ఐటి పార్కులకు కేటాయించిన భూముల్లో కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో రైస్,టెక్స్‌టైల్స్, గ్రానైట్ పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. ఎంజీఎం ఆ సుపత్రిని 1000 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసిన అవసరమైన డాక్టర్లు, ఇతర సిబ్బందిని నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం శోచనీచయమన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అవసరమైన డాక్టర్లను, నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లను నియమించాలన్నారు. ఎంతో మంది దాతలు విరాళంగా ఇచ్చిన కోట్లరూపాయల మిషనరీ టెక్నీషియన్లు లేక నిరుపయోగంగా వుంటున్నాయన్నారు. వెంటనే టెక్నీషియన్లను నియమించి మిషన్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

కోచ్ ఫ్యాక్టరీకి పూర్తిస్థాయి నిధులు కేటాయించాలి..

దశాబ్దాల పోరాటం నేపథ్యంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్నా త్వరితగతిన ఈ నిర్మాణం పూర్తి చేయడానికి పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయాలన్నారు. తద్వారా జిల్లావాసులకు 40-50 వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో చేపల ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని 5 ఎకరాల భూమిని కేటాయించి ఏర్పాటు చేయాలన్నారు. ఉత్తర, దక్షిణ భారత దేశానికి కూడలిగా ఉన్న కాజీపేటను రైల్వేడివిజన్‌గా మార్చాలన్నారు. దేవాదుల కాలువలకు మరమ్మతులు పూర్తిచేసి సాగునీటిని అందించాలని కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టు నీటిని భీమదేవరపల్లి మండలానికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి..

జిల్లాలోని ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న నిరుపేదలకు పట్టాలిచ్చి పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు. నిరుపేదలకు మౌళిక వసతులు కల్పించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. హన్మకొండలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ప్రైవేటు ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి పేదలకు విద్యనందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ తదితరపేర్లతో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను సత్వరమే అమలుచేయాలని కోరారు. ప్రైవేటు రంగంలో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను తక్షణమేలబ్దిదారులకు పంపిణీ చేయాలన్నారు. గిరిజనులకు ఐటిడిఏను ఏర్పాటు చేయాలన్నారు. వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పెన్షనర్ సమస్యలను పరిష్కరించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య, బొట్ల చక్రపాణి, రాగులరమేష్, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, గుమ్మడిరాజుల రాములు, దొగ్గెల తిరుపతి, ఎల్. దీప, కాడబోయిన లింగయ్య, ధరావత్ భానూనాయక్, సారంపల్లి వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

'బెస్ట్ అవెలబుల్' స్కీం ఎత్తివేసేందుకు కుట్ర.. ?

- రెండేళ్లుగా నిధుల్లేక యాజమాన్యాల విలవిల
- కష్టాల్లో బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులు
- నేటికీ విద్యార్థులకు ఇవ్వని పాఠశాల యూనిఫాం
- సిలబస్ పూర్తయినా నేటికి అందని పాఠ్యపుస్తకాలు
- పట్టించుకోని ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు
- అప్పుల్లో కూరుకుపోయిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు
- నిరాధారణకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు



నవతెలంగాణ-నక్కలగుట్ట

నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో నాణ్యమైన కార్పొరేట్ విద్య అందించాలని ఉద్దేశంతో ప్రారంభమైన బెస్ట్ అవైలబుల్ స్కీం నిర్వహణ గాడితప్పింది. రెండేళ్లుగా ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అప్పుల్లో కూరుకుపోయాయి. దీంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సరైన విద్య, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారింది. పేదరికంలో మగ్గుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అందించాలనే ఉద్దేశంతో గతంలో ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ప్రారంభించింది. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పిస్తారు. పుస్తకాలు నోట్‌పుస్తకాలు, బట్టలు తదితర అన్ని సౌకర్యాలను ఈ పథకం కింద విద్యార్థులకు అందజేయాల్సి ఉంది.

రూ.కోట్లలో పెండింగ్ ...

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యతో పాటు వసతి అందిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. మూడేళ్లుగా విద్యార్థులకు విద్యతో పాటు పుస్తకాలు మౌలిక సదుపాయాలు యాజమాన్యాలు కల్పిస్తున్నాయి. కానీ ప్రభుత్వ మాత్రం వారికి బిల్లులు చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుంది. దీంతో ఒక్కో పాఠశాలకు కోట్లలో బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం గానీ మంత్రులుగాని పరిష్కారానికి చొరవ చూపకపోవడం బాధాకరం.

యూనిఫాం ఇవ్వక విద్యార్థుల ఇబ్బందులు ...

కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టినప్పటికీ నిధులు లేకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించలేక పోతున్నాయి. దీంతో యూనిఫాంలో సైతం అందించలేని పరిస్థితిలో యాజమాన్యాలు ఉన్నాయి. మెరుగైన విద్యను అందిస్తున్నప్పటికీ ఇతర విద్యార్థులతో సమానంగా వీరు ఇతర విషయాల్లో ఉండలేక పోతున్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయడంతో పాటు మెనూ చార్జీలను పెంచితే విద్యార్థులకు ఉపయోగకరంగా మారనుంది. లేదంటే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల చేతు లెత్తితేసే దౌర్భాగ్య పరిస్థితులు వచ్చే అవకాశం లేకపోలేదు.

నిరుపేద ఎస్సీ,ఎస్టీ విద్యారులకు కార్పొరేట్ విద్య నందించేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన బెస్ట్ అవెలబుల్ పథకాన్ని ప్రారంభించింది. రోజురోజు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం టారీఫ్‌ను పెంచక పోవడంతో బెస్ట్ అవెలబుల్ పథకాన్ని అమలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యాలు

స్కీం ఎత్తేసేందుకే కుటిలయత్నాలా ?

తాము విద్యార్థులకు విద్య, వసతి అందించలేమని చేతులెత్తేస్తుంది. నిరుపేద విద్యార్థులను కార్పొరేట్ విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే పథకాన్ని నీరుగార్చేందుకు నిధులు విడుదలలో జాప్యం, నిధుల విడుదలను నిలిపి వేస్తుండడంతో పాఠశాల యాజమాన్యాలు మా వల్ల కాదంటూ బాధ్యతల నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటు సోషల్ వెల్ఫేర్ అధికారులకు లేఖలు రాస్తున్నారు.

గురుకులాలు ఒకే మరి వీటి సంగతేంది ?

ఇటీవల గురుకులాలకు ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచింది. రాష్ట్రవ్యాప్తంగా శనివారం గురుకులాల్లో పండగ వాతావరణంలో తల్లిదండ్రుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలందరికీ నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందజేస్తామని ప్రకటించారు. కానీ బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో మాత్రం ప్రభుత్వం మెనూ పెంచడంపై దష్టి సారించలేదు. కనీసం పెండింగ్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఛలో హైదరాబాద్ జయప్రదం చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లింగయ్య

నవతెలంగాణ-ఐనవోలు



గొర్రెలు, మేకలు పెంపకందారులు సమస్యల పరిష్కారానికి ఈనెల 19న ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షులు, పెంపకం దారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జీఎంపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడ బోయిన లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలకమిటీ సమావేశం కావటి బజ్జెల్ అధ్యక్షతన ఐనవోలు మండల కేంద్రంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై లింగయ్య మాట్లాడుతూ ఈనెల 16నుండి అసెంబ్లీ సమావేశాల్లో గొర్లకాపర్ల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో గొర్ల పంపిణీ కై ప్రత్యేక చర్య తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందార్ల సంక్షేమానికి కావాల్సిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత డిడిలు తిరిగి ఇవ్వడంతో గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాల్లో ప్రతీరోజు వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నా ఎలాంటి నష్టపరిహారం అందటంలేదన్నారు. పశువైద్యుల పనివేళలు కూడా గొర్రెల పెంపకందార్లకు ఉపయోగకరంగా లేవ ని తెలిపారు.. రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నట్టల నివారణ మందులు ఇవ్వడం లేదన్నారు. గొర్రెల పెంపకం దార్ల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తున్నారు.

మహబూబ్‌నగర్‌లోని డక్కనిజాతి గొర్రెల పరిశోధనా కేంద్రాన్ని క్రమంగా ఎత్తివేస్తు గొర్ల కాపర్ల వత్తిపై దెబ్బతీసే ప్రమాదం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు, మండల ఉపాధ్యక్షులు కావటి బద్వేల్. బొమ్మ కంటి యాకయ్య దయాకర్, ఉడుత చేరాలు, నల్లబెట్టా వెంకటయ్య, భాస్కర్,.బాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సహాయ పునరుత్పత్తి, సాంకేతికత బోర్డు సభ్యురాలుగా ఎంపీ కడియం కావ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



జాతీయ సహాయ పునరుత్పత్తి, సాంకేతికత బోర్డుసభ్యురాలిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లోక్ సభ సభ్యులు ఇద్దరు సభ్యులుగా ఉండే ఈ బోర్డుకు ముగ్గురు సభ్యులు నామినేషన్ వేయగా అందులో ఒకరు ఉపసంహరించుకున్నారు. డాక్టర్ కావ్య ఎన్నికయ్యారు. డాక్టర్ కావ్య ఇప్పటికే ఆరోగ్య మంత్రిత్వశాఖకు అనుబంధంగా పనిచేసే ఆరోగ్య కుటుంబ సంక్షేమ సబ్ కమిటీ, స్కిల్ డెవలప్ మెంట్ సబ్‌కమిటీలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

ఘనంగా విజయ్‌దివస్

జాతీయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విజయ్ దివస్ జాతీయ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం హనుమకొండ టీవీ టవర్ కాలనీలోని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల వేలంగిని పాఠశాలలో విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులను అధ్యాపకులను ఉద్దేశించి ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 1971లో ఈస్ట్ పాకిస్థాన్, ప్రత్యేక బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం ఏర్పాటు చేయటంలో భారతదేశం సాధించిన విజయస్ఫూర్తిని సైనికుల త్యాగాలను ఈ సందర్భంగా తెలియజేయడమైనది దేశభక్తి దేశం విద్యార్థులు చిన్నతనంలోనే దేశభక్తిని సామాజిక స్ఫూర్తిని అలవాటు చేసుకోవడంలో కషి చేయాలని సామాజికవేత్తల సహకారం స్ఫూర్తిని సైనికుల త్యాగాల స్ఫూర్తిని అలవాటు చేసుకోవాలని ఉద్దేశించి చెప్పడమైనది అనంతరం విద్యార్థులందరికీ పండ్లు ఫలాలు అందజేశారు.

కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



- మధ్యాహ్నం భోజన కార్మికుల అరెస్టు
- కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-సుబేదారి

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లులో వెంటనే విడుదల చే యాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్ర భుత్వం రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సో మవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వ హించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సీఐటీయూ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఎదుట హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ మెయి న్ గేటుకు అడ్డంగా ఉండి ధర్నా చేశారు. 48 గంటల వరకు వరకు చేయరాదని కార్మికులతో వాగ్వాదం చే యడంతో లోపలికి వెళ్లేందుకు యత్నించిన వారిని పోలీసులు బలవంతంగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జి ల్లా కార్యదర్శి రాగుల రమేష్, శ్రామిక మహిళ జిల్లాకన్వీనర్ నడిగొండ రజి త మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో మధ్యాహ్న భోజనకార్మిలు నెలలు తరబడి బిల్లులు రాకపోవడం తో అప్పు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతుండటంతో కార్మికుల అప్పులపాల వుతున్నారన్నారు. తెచ్చిన అప్పులను వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గతంలో చేసిన వాటికే బిల్లులు రాలేదాని.. పైగా రాగిజావ పోయాల ని బిల్లులు రాకపోయినా పిల్లలకు రెండు రకాల కూర లు వండిపెట్టాలని ఒత్తిడిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయకుండా వంటలు ఎలా వండి పెడతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇ ప్పటివరకు ఉన్న పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని ప్రభు త్వాన్ని వారు డి మాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు కార్మికులకి పదివేల రూపాయ లు నెలకు ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన అమలు చేయలేదని తక్షణమే హామీని అమలు చే యాలని వారు కోరారు.

పెరిగిన ధరలు అనుగుణంగా పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదని, కార్మికుల జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటిం చిన రూ.10వేలు వెంటనే అమలు చేయాలని లేని యెడల పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి.సమ్మక్క సరిత జి.శాంత పర్వీన్ కవిత ప్రేమలత సంధ్య లక్ష్మి జి.సక్కుబాయి రాధా శ్రీలత కొమరమ్మ రేణుక మంజుల కవిత, కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

సీపీఐ(ఎం) నుంచి ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్‌లు బహిష్కరణ

నవతెలంగాణ-వరంగల్

సీపీఐ(ఎం) పార్టీలో గత కొంతకాలంగా ముక్కెర రామ స్వామి, మాలోతు సాగర్‌లు ఆర్థిక అవకతవతలకు పాల్పడుతూ, పార్టీ కార్యక్రమాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నందున సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నిర్ణయాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ తొలగించినట్లు సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్. రంగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్కప్రశాంత్

నవతెలంగాణ-వరంగల్



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం ఏకశిలా పార్కు వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానంలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పేస్కేల్ ఇవ్వాలని కోరుతూ సమ్మె చేస్తున్నారని వీరికి ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. 18ఏళ్లుగా 19600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ వారిని రెగ్యులరైజ్ చేయకపోవడం, అంతేకాకుండా కాంగ్రెస్ మేనిఫెస్టోలో వారిని రెగ్యులర్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారు సమ్మె చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి వారు కోరుతున్నటువంటి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలన్నారు. లేని ఎడల వారికి అండగా ఎస్ఎఫ్ఐ నిలిచి పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సర్వ శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు

భోజన విరామంలో నిరసన

నవతెలంగాణ-సంగెం



గత కొన్ని రోజులుగా సర్వ శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వివిధ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు సమ్మెకు మద్దతు తెలుపుతూ సోమవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ సంఘీభావం తెలిపారు. గత సంవత్సరం 2023 ఎన్నికల సమయంలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీని నెరవేర్చని కారణంగా, ఉద్యోగులను పట్టించుకోని కారణంగా, తెలంగాణ రాష్ట్రంలోని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరూ నిరవధిక సమ్మె కు దిగడం జరిగింది. సోమవారం ఈ సమ్మె 11వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు మద్దతుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సర్వ శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేస్తూ భోజనం విరామ సమయంలో వారు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో తిమ్మాపురం ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ సీహెచ్.రవీందర్, సుధాకర్, శ్యాం, కుమార్, శ్రీనివాస్, ఆనందయ్య అశోక్, రవళి, శ్యామ్ సుందర్, హైస్కూల్ రంగంపేట ఉన్నత పాఠశాలలో ఆర్.సారంగపాణి, రాజు, అశోక్, సుష్మిత, రమేష్ శాంతావతి గురుదేవ్ మొండ్రాయి హైస్కూల్ లో ప్రకాష్, మాధవి, రామచంద్రం, మనోహర్, అరుణాదేవి, స్వామి, వీరకుమార్, వసంత, జ్యోతి రాణి, పూర్ణచందర్, తిమ్మాపురం ప్రైమరీ స్కూల్‌లో విజయ, కిషోర్, రంగంపేట ప్రైమరీ స్కూల్‌లో స్వర్ణలత, మోసిన్, గవిచర్ల హైస్కూల్‌లో రమాదేవి, వాసు, సత్యమూర్తి, సుజన, శశిధర్, షకీరా బేగం, నార్లవాయి ప్రైమరీ స్కూల్‌లో కమరున్నిసా బేగం తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మద్దతు తెలియజేశారు

18న టెన్త్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

పదవ తరగతి విద్యార్థుల కోసం రేపు (బుధవారం) ఉర్సు గుట్ట వద్దగల నాని గార్డెన్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సోమవారం వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ కార్యవర్గ సమావేశం స్పందన పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా వడుప్సా వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య కార్యదర్శి జన్ను విలియం, కోశాధికారి బాలవారి సుధీర్‌లు మాట్లాడుతూ రాబోయే మార్చ్ - 2025 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఉద్దేశించి 10వ తరగతి విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం (అవగాహనసదస్సు) నిర్వహించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈకార్యక్రమాన్ని రాష్ట్రస్థాయి సబ్జెక్టు నిపుణులచే నిర్వహించి పదవతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించుటకు కావలసిన సూచనలు చేయడం జరుగుతుందన్నారు. వరంగల్ పరిధిలోని పాఠశాలల యాజమాన్యాలు, పదవ తరగతి విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈసమావేశంలో వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ సలహాదారులు సుధాకర్, విద్యాసాగర్ ఉపాధ్యక్షుడు సింగారపు రాజు కార్యదర్శులు ఎండీ.నజీరుద్దీన్, ఎండీ.ఉస్మాన్ అలీ అకాడమిక్ కన్వీనర్ రేపల్లె అశోక్ కుమార్ కన్వీనర్లు మాధవి, ఖలీల్, వెంకటేశ్వరరెడ్డి ఈసీ మెంబర్స్ సమీర్, ఇనయత్, వెంకటేశ్వర్లు, శశిధర్‌రెడ్డి, రాజేందర్, గౌస్, మురళి, అవినాష్ పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్వే చేపట్టాలి

జడ్పీ సీఈవో రామ్ రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం



గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని జడ్పీ సీఈవో రామ్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు సోమవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిమిత్తం ప్రత్యేక యాప్‌ను రూపొందించి, లాగిన్లు ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శులకు అందించింది. ప్రభుత్వం ఇండ్లు అవసరమని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు యాప్ నందు పోర్టు చేశారు. యాప్‌లో ఉన్న లబ్ధిదారుల వివరాల ప్రకారం వారి ఇంటికి వెళ్లి సంబంధిత ధ్రువపత్రాలు ఆన్‌లైన్ నందు అప్‌లోడ్ చేయడంతో పాటు, పూర్తి వివరాలు పొందుపరచాల్సి ఉంటుంది. సర్వేను ఉద్దేశించి జడ్పీ సీఈఓ మాట్లాడుతూ నిర్దేశించిన సమయం లోపల సర్వే పూర్తి చేయాలన్నారు. యాప్‌లో ఎదురవుతున్న టెక్నికల్ సమస్యలు త్వరలో పరిష్కరింపబడతాయని తెలిపారు. సర్వే నిర్లక్ష్యం వహించవద్దని, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కువ కుటుంబాలు ఉన్న గ్రామాలలో అవసరమైన లాగిన్లు క్రియేట్ చేసుకొని సర్వే పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట ఎంపీడీవో ఈగల భారతి, ఎంపీవో అంబటి సునీల్‌రాజ్, పంచాయతీ కార్యదర్శులు పులి స్రవంతి, సట్ల సుప్రజ, ఆఫీస్ సబార్డినేట్ షేక్ షఫీ, గ్రామ కారోబార్ కాసు యాకయ్యతో పాటు పంపు మెకానిక్ రమేష్ ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: కమిషనర్ అశ్విని తానాజీవాకడే

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్-17,హెల్త్, శానిటేషన్-6, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)-4,టౌన్ ప్లానింగ్-31,మంచినీటి సరఫరా-4,ఎలెక్ట్రికల్ విభాగం-1, మొత్తం 63దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమి షనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, ఇన్‌ఛార్జ్ సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, హెచ్ ఓ రమేష్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి..

కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-వరంగల్



వరంగల్‌లోని సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్, పరిపాలన విభాగం, ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది, పోస్ట్ నెటల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ స్టోర్, కిచెన్‌లను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆస్పత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రిలోని లోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుప త్రికి ప్రతిరోజు 300 మంది పేషంట్లు వస్తున్న దృష్ట్యా ప్రస్తుతం ఉన్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసందర్భంగా వంటగదిను కలెక్టర్ స్వయంగా సందర్శించి సరుకుల నాణ్యతను, వండిన వంట పదార్థాలను పరిశీలించారు. ఆస్పత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్‌తో పాటు ఐడి కార్డులు అందజేయాలన్నారు. ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేషెంట్లకు ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలని బయట నుండి పేషెంట్ల ద్వారా తెప్పించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు ఫార్మసిస్టును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో మల్టీ ప్యారా మానిటర్‌ను ప్రారంభించారు. ఆస్పత్రిని, పరిసరా లను పరిశీలించి పనికిరాని వస్తువులను పరిసరాలలో పేరుకొని ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పరిసరాలలో ఎలుకల నివారణ నిమిత్తం కాంక్రీట్ వేయాలని సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా వారి సౌకర్యార్థం కావలసిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను ఉన్నతాధికారులకు పంపుటకుగాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ఆర్ఎంఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్యజిత్ రే, ఏవో సాజిద్ తదితరులు పాల్గొన్నారు..

నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం.. మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్..!

నిర్మాణంలో లోపాలు.. బిల్లుల విడుదల..

మౌనం వీడని మంచినీటి సరఫరా అధికారులు

తాగునీటి కోసం తండ్లాడుతున్న తండావాసులు

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఖానాపురం



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని రంగాలను పకడ్బందీగా అభివృద్ధి చేసే క్రమంలో మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల గ్రామాలకు సైతం శుద్ధిత నీరును అందించాలనే లక్ష్యంతో రూ.లక్షలు ప్రజాధనాన్ని వెచ్చించి భగీరథ వాటర్ ట్యాంకుల నిర్మాణాలను చేపట్టింది. ఈక్రమంలో సదరు కాంట్రాక్టర్లు టెండర్లు చేజిక్కించుకొని అధికారులకు ఆమ్యామ్యాలు అప్పజెప్పి నామమాత్రంగా వాటర్ ట్యాంక్ నిర్మించడంతో అనేక లోపాలు తలెత్తాయి. కాగా భగీరథ నీరు వాటర్ ట్యాంకులకు వస్తున్నాయి తప్పా ప్రజలకు అందని పరిస్థితి నెలకొన్నది. దాంతో గ్రామంలో నిర్మించిన వాటర్‌ట్యాంక్ అధికారుల నిర్లక్ష్యానికి, కాంట్రాక్టర్ల అలసత్వానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. వివరాల్లోకి వెళితే మండలంలోని దబ్బీర్ పేట గ్రామంలో సుమారు రూ.25 లక్షల ప్రజాధనాన్ని వెచ్చించి మిషన్ భగీరథ ట్యాంకును నిర్మించారు. కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టిన క్రమంలో మంచినీటి సరఫరా శాఖ అధికారులు పనుల వైపు కన్నెత్తి చూడకపోవడంతో వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మిగిలింది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన వాటర్‌ట్యాంక్ నిరుపయోగంగా మారింది. దాంతో భగీరథ నీరు గ్రామానికి అందడం లేదు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తికానప్పటికీ కాంట్రాక్టర్‌కి పూర్తిస్థాయి బిల్లులు చెల్లించినట్లు సమాచారం. కాగా గ్రామ పరిధిలో పూర్తిస్థాయిలో భగీరథ పనులు పూర్తయినట్లు, ఇంటింటికి మంచినీటి సరఫరా అవుతున్నట్లు క్లియరెన్స్ సర్టిఫికెట్ సైతంపై అధికారులకు సమర్పించడం విడ్డూరంగా మారింది. గిరిజన తండాలో ఉన్న మంచినీటి చేతి పంపు సైతం మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో తండావాసులు మంచినీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొన్నది. మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్‌ని ఉపయోగంలోకి తేవాలని పలుసార్లు గ్రామ ప్రజలు సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ, అధికారులు పెడచెవున పెడుతున్నారనేది సమాచారం. ఇకనైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి నిరుపయోగంగా ఉన్న వాటర్‌ట్యాంక్‌ని ఉపయోగంలోకి తీసుకురావాలని, ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మా గ్రామాలకు డబుల్ రోడ్డుగా మార్చండి..

పర్వతగిరి నుంచి రెడ్లవాడ వరకు ఆరు కిలోమీటర్ల మేర ఇరుకైన రోడ్డు

ప్రమాదాల బారిన ప్రయాణికులు, బాటసారులు

ఎమ్మెల్యే నాగరాజు చొరవచూపాలి

నవతెలంగాణ-పర్వతగిరి





వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గం పర్వతగిరి మండలంలోని ఇస్లావత్‌తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్ళేందుకు ఆరు కిలోమీటర్ల రోడ్డు ఉంది. ఇస్లావత్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలో భూక్యా తండా, ధరంసోత్‌తండా, మూడుతండా, మంగలి బోడుతండా, మూడుబీచార్యతండాలు ఉన్నాయి. ఇవి కొన్ని దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోని గిరిజన తండాలు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వారు గుర్తుకు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి గెలిచిన తరువాత ఏ నాయకుడు కూడా అటు వైపు కన్నెత్తి చూడరు. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సైతం గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. వానొస్తే కనీసం నడిచి వెళ్ళేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో తమ తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గత బీఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి గిరిజనులు విన్నవించారు. అనేక సందర్భాల్లో ప్రజా ప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్నారు. చివరికి 2018-19 సంవత్సరంలో ప్రత్యేక అభివృద్ధి పథకం కింద గ్రామీణ రహదారుల నిర్మాణ పథకం కింద నిధులు విడుదల చేశారు. ఇందులో భాగంగా పర్వతగిరి మండలంలోని హిందూ శ్మశానవాటిక మూల మలుపు నుంచి ఇస్లావత్ తండా గ్రామం మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు, అలాగే ఇస్లావత్ తండా నుంచి దౌలత్‌నగర్ గ్రామం వరకు సింగిల్ రోడ్డు మంజూరు చేసి పనులు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు కాని ఇప్పుడు రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. లోలెవెల్ కాజ్‌వే పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు తక్కువ దూరం ఉన్న రహదారి ఇది. రేయింబవళ్ళు కార్లు, ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు ఈరోడ్డు గుండా ప్రయాణం సాగిస్తున్నాయి. అయితే సింగిల్ రోడ్డు మూలంగా అనేక మంది ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా ఉండడం, మూల మలుపులు తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయ్యగారి కుంట, బంజ రుదొడ్డి వద్ద మూలమలుపుతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కుంటకట్ట ఇరుకుగా ఉండడం వల్ల గతంలో ఓ వీఆర్ఏను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలు చోటు చేసు కున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిన రోడ్ల అభివృద్ధిని, ప్రస్తుత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక దృష్టి సారించి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు కృషి చేయాలని తండా వాసులు కోరుతున్నారు. అలాగే సంబంధిత శాఖ అధికారులు స్పందించి పర్వతగిరి మండలంలోని ఇస్లావత్‌తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్ళే రోడ్డుపై ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగి ంచాలని గిరిజనులు వేడుకుంటున్నారు. అలాగే వరంగల్ నుంచి మహబూబాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

డ్రోన్ స్ప్రేయర్‌తో రైతులకు ఎంతో మేలు

మన అగ్రిటెక్ సీఈఓ పాశికంటి రమేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

డ్రోన్ స్ప్రేయర్‌తో పంట పొలాలకు పిచికారి చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని మన అగ్రిటెక్ సీఈఓ పాశికంటి రమేష్ అన్నారు. సోమవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని మన అగ్రిటెక్ ఆధ్వర్యంలో దక్ష కంపెనీ నూతన డ్రోన్ స్ప్రేయర్‌ను వరంగల్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున డ్రోన్ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మలతో కలిసి మన అగ్రిటెక్ సీఈవో పాశికంటి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సేవలను విస్తరించిన మన అగ్రిటెక్ సంస్థ మరింత విస్తృతంగా సేవలు అందించే దిశగా గ్రామస్థాయిలో సంస్థ వాలంటీర్లు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ స్ప్రేయర్ ద్వారా రైతులకు ఖర్చు సమయం ఆదావుతుందన్నారు. డ్రోన్ కొనుగోలు చేసిన రైతు ఇతర రైతుల పంటలకు పిచికారి చేసి అధిక మొత్తంలో డబ్బులు సంపాదించుకోవచ్చన్నారు. ఆసక్తి గలవారు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మన అగ్రిటెక్ సంస్థను సంప్రదించాలని రమేష్ కోరారు.



విద్యార్థులు ఉన్నత స్థానాలను పొందాలి

మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి

నవతెలంగాణ - పర్వతగిరి



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. పర్వతగిరి మండలం బూరుగుమల్ల యూపీఎస్‌లో సోమవారం చందా శోభారాణి, రమేష్, రాహుల్ ఆధ్వర్యంలో 64 మంది విద్యార్థులకు రూ.25 వేల విలువగల స్కూల్ బ్యాగులను వితరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వితరణ చేయడం హర్షనీయమన్నారు. .ఈకార్యక్రమంలో ఎంఈఓ గాయపు లింగారెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పాక రమేష్‌బాబు, హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమాదేవి, జగదీష్, కళ్యాణి, మధుసూదన్, చంద్రబాను, రాజు, రజనీ దేవి, దివ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ

నవతెలంగాణ - పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్లో ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో నెక్కొండ మండలం అప్పలరావుపేటలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శోభారాణి సోమవారం విద్యార్థులకు రూ.30 వేల విలువగల స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ఎంఈఓ లింగారెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిణి, రామస్వామి, నవీన్, ప్రసాద్ కిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ - పర్వతగిరి



హైదరాబాద్‌లోని గాంధీ. భవన్‌లో సోమవారం ఉదయం 11.30 గంటలకు బం గ్లాదేశ్ లిబరేషన్ డే విజయ్ దివస్ సంద ర్భంగా హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం జరిగిన జెండా విష్కరణ కార్యక్రమంలో భాగ ంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్, పర్వత గిరి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు పుల్లూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన కళాకారులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-వరంగల్



అర్హులైన కళాకారులందరికి కల్చరల్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గన్నారపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర కృష్ణ అన్నారు. తెలంగాణ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు కళాకారులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుండి ప్రజా కళాకారులుగా కల కోసం కాదు కళ ప్రజల కోసం అని నమ్మి సామాజిక రుగ్మతలు, మధ్యపాన నిషేధం, వరకట్న దురాచారాలు, నిరక్షరాస్యత వంటి కార్యక్రమాలు, వేలాది ప్రదర్శనలు ఇస్తూ ప్రజలను, చైతన్యవంతులను చేశారని, అంతేకాకుండా తెలంగాణ మలిదశ ఉద్యమంలో సీమాంధ్ర పెట్టుబడి దారుల వలస ఆంధ్ర ఆధిపత్యాన్ని, అహంకారాన్ని ప్రశ్నించారని, మట్టి పాటల పూదోటలై వేలాది వేదికలపై ధూమ్‌దామ్ లు, ఆట -పాట- మాట నీపాటనై వస్తున్న నమ్ము అంటూ పల్లెపల్లె తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులను చేశామన్నారు. ఈకార్యక్రమంలో కడమంచి చిన్న యాదగిరి, కుంట శాంతి, అముదాల సుమలత, ముత్యాల శ్రీలత, ముద్ర, బోయిన సాంబయ్య, కడమంచి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేదాసి మోహన్‌కు అంబేద్కర్ జాతీయ అవార్డు ప్రధానం..

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేదాసి మోహన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా 2024 సంవత్సరానికి గాను జాతీయ అవార్డు కమిటీ వారు కేదాసి మోహన్‌ను ఎంపిక చేశారు. డిసెంబర్ 15న (ఆదివారం) దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా మోహన్ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు గ్రహీత కేదాసి మోహన్ మాట్లాడుతూ బహుజన వర్గానికి తాను చేసిన సేవలను గుర్తించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణ కమిటీ సభ్యుడు గుర్రాల శ్రీనివాస్‌లకు కతజ్ఞతలు తెలియజేశారు. అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, రాబోయే రోజుల్లో మరింత బాధ్యతగా పనిచేస్తూ అంబేద్కర్ వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పరుస్తూ బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా పనిచేస్తానన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

50ఏళ్ల తరువాత పంచుకున్న నాటి జ్ఞాపకాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాకతీయ వైద్య కళాశాల లోని ఎన్ఆర్ఐ హాల్‌లో ఆదివారం 1974 బ్యాచ్‌కి చెందిన వైద్య విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ తోపాటు వివిధ రాష్ట్రాలలో, దేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఈసమ్మేళనానికి వచ్చారు. 50 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో పూర్వ విద్యార్థులు పరస్పరం ఆప్యాయతో ఆలింగనం చేసుకున్నారు. నాజ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఒకరినొకరు పరిచయం చేసుకొని కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాము చదువుకున్న క్లాస్ రూములను, ల్యాబ్, రిసెప్షన్ హాల్, ఇతర ప్రాంతాలను చూసి గత అనుభూతులను నెమరు వేసుకున్నారు. తాము చదువుకున్న, తమ ఉన్నతికి వేదిక అయిన కేఎంసీ అభివృద్ధికి సహకరించాలని నిర్ణయించారు కాలేజీ క్యాంపస్‌లో ఏదైనా శాశ్వత భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈకార్యక్రమంలో భాగంగా నాటి గురువులు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ బుచ్చిరెడ్డి, డాక్టర్ క్రాంతి రావు, డాక్టర్ దామోదర్ కౌశికర్, డాక్టర్ శశి కుమార్, డాక్టర్ ఏకనాదం, తదితరులను ఘనంగా సన్మానించారు. స్థానికంగా ఉన్న పూర్వ విద్యార్థులు డాక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ ప్రదీప్‌రెడ్డి లు పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

ప్రజా ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి

భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి,చట్ట ప్రకారం పరిష్కారానికి చొరవ చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.ఇవాళ్టి ప్రజాదివాస్ కార్యక్రమంలో 16మంది బాధితులు ఫిర్యాదు చేయగా, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఆదేశించారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిఎం అండ్‌హెచ్ఓ ఎన్. గోపాల్‌రావు, సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, డిసిఎస్ ఓషా ఫైజల్ హుస్సేనీ, డిఎం డిసిఎస్ఓ రాంపతి, ఎస్సి వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డి, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఎల్‌డి ఎం జయ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆదాయ పన్ను, పెర్క్స్ భారంతో నష్టపోతున్న కార్మికులు

- ప్రభుత్వం యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలి

- సిఐటియు నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణిలో కార్మికులు ఆదాయపన్ను, పెర్క్స్ భారంతో అధికంగా నష్టపోతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీఈయూ-సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికె-5 గనిలో సోమవారం కార్మికులను కలిసి సంతకాలు సేకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు కంపెనీలో క్వార్టర్ తీసుకుంటే దాని ద్వారా క్వార్టర్ అద్దె, కరెంటు, నీరు, గ్యాస్ బిల్లులతో కలిపి అదనపు ఆదాయాన్ని చూపుతూ యాజమాన్యం మరింత భారం వేస్తున్నదని దీనివలన కార్మికుడు మరింత ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. దీన్ని గమనించిన జాతీయ కార్మిక సంఘాలు అలవెన్స్‌లపై ఆదాయపన్ను రద్దు చేసేలా 2011లో ఒప్పందం చేస్తే ఇప్పటి వరకు గెలిచిన సంఘాలు సింగరేణిలో అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని, జాతీయ సంఘాల ఒప్పందాన్ని అమలు చేసేలా చూడాలని సూచించారు. ఆదాయపన్ను భారాన్ని తగ్గిస్తామని, అన్ని యూనియన్లతో పాటు, అసెంబ్లీ ఎన్నికలలో అన్ని పార్టీలు హామీ ఇచ్చాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో కార్మికులకు ఈ ఒప్పందాన్ని అమలు చేసేలా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. మారుపేర్ల వలన అనేకమంది కార్మికులు విజిలెన్స్ పెండింగ్ కేసులతో ఇబ్బంది పడుతున్నందున ఈ సమస్యకు పరిష్కారం చూపేలా అసెంబ్లీలో సరైన చర్చ చేసి కార్మిక సమస్యలు పరిష్కరించాలన్నారు.



ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

సీఐటీయూ నాయకులు వెలిశెట్టి రాజయ్య

ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆశా వర్కర్ల చేపడుతున్న బస్సుయాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ... డిసెంబర్ 15న నిర్మల్ జిల్లాలో బస్సుజాతా ప్రారంభమై డిసెంబర్ 30వరకు అన్ని జిల్లాల్లో తిరిగి డిసెంబర్ 31న హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, కుమారి, నిర్మల, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



'కుమారస్వామి'కి అంబేద్కర్ నేషనల్ అవార్డు


నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ఇనగాల కుమారస్వామి సోమవారం బాబా సాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డును బిఎస్ఎ బహుజన సాహిత్య అకాడెమీ నేషనల్ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నాడు. దేశ రాజధాని ఢిల్లీలోని ఆంధ్ర ఆడిటోరియం భవన్‌లో అవార్డును అందుకున్నారు వీరు ఎస్‌సి. ఎస్‌టి. అసోసియేషన్ కెటిపిపి బ్రాంచ్ అధ్యక్షులుగా అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తూ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేశారు. ఆర్టిజన్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని జెన్‌కో అన్ని యూనియన్ నాయకులను ఏకం చేస్తూ కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తున్నందుకుగాను అంబేద్కర్ ఆశయాలను, వారి భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తున్నందుకుగాను కుమారస్వామి సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు బిఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామి తెలిపారు.

గ్రూపు-2 పరీక్షలో కొయ్యూర్ ఎదురు కాల్పులపై ప్రశ్న

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నిర్వహించిన గ్రూపు-2 పరీక్ష పేపర్లలో మల్హర్ మండలం (అప్పటి తాడిచర్ల) మండల పరిషత్ అధ్యక్షుడిగా కొనసాగిన బెల్లంకొండ మల్హార్‌రావు నక్సలైట్ల చేతిలో హత్య చేయచేబడ్డాడు. ఈ ఘటనపై గ్రూపు ప్రశ్న పత్రంలో నక్సలైట్ ఉద్యమ కాలం నాటి ముఖ్య ఘటనలు అనే ప్రశ్నకు నాలుగు ఆప్షన్లు ఇవ్వగా 'తాడిచర్ల మండల అధ్యక్షుడు మల్హార్ రావు



హత్య' అని అడి గారు. మల్హార్‌రావు నక్సలైట్ల చేతిలో 1989లో హత్యకు గురయ్యాడు. దీంతో పాటు మరో ప్రశ్న 'నక్సలైట్లపై జరిగిన ఎదురు కాల్పులను కాలక్రమానుసారంగా అమర్చండి అని అడిగారు. ఈ ఎదురు కాల్పులు 1999లో 25ఏండ్ల కిందట జరిగాయి. ఇందులో నక్సలైట్ అగ్రనేతలు నల్లా ఆదిరెడ్డి,ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి, శీలం నరేష్, పశువుల కాపరి లక్ష్మీరాజాం అమరలయ్యారు. మల్హార్‌రావు హత్య, నక్సలైట్ల ఎదురు కాల్పుల ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడం విశేషం. నాటి సంఘటనలు గ్రూప్-2 పరీక్ష పత్రాల్లో రావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు.

ప్రజా సమస్యలను తీర్చడమే ప్రధాన లక్ష్యం

ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు..
విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
ప్రతి సోమవారం ప్రజావాణి
ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్
ప్రతి శనివారం ఆర్బిట్రేషన్ కోర్టు
ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తర్వాత.... ఆరు నెలల క్రితం జయశంకర్ భూపా లపల్లి జిల్లా కలెక్టర్‌గా రాహుల్‌శర్మ నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వరుస సమీక్షలు, తనిఖీలు, పర్యటనలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం జిల్లా మీద ఓ అవగాహనకు వచ్చారు. ఇక్కడి ప్రజల అవసరాలు తెలుసుకున్నారు. వాటిని తీర్చేందుకు పటిష్ట ప్రణాళికలతో ముందుకు పోతున్నారు. ఈ క్రమంలో జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు.. ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. సోమవారం ఆయన 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14తేదీ నుండి జిల్లాలోని ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, మోడల్ రెసిడెన్షియల్ మరియు కెజిబివిల్లో కామన్ డైట్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి లోటు పాట్లు రాకుండా ఇట్టి కార్యక్రమాన్ని పకడ్బందీ గా అమలు చేస్తామని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో ఆహార నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షణకు నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షణకు కాటారం, భూపాలపల్లి రెవెన్యూ డివిజన్లలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ అన్ని సంక్షేమ శాఖల వసతి గహాలతో పాటు కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ తదితర పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంతో పాటు మండల కేంద్రాలలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు నేరుగా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చు అన్నారు. ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చడమే మొదటి ప్రాధాన్యత అన్నారు.ఆహార నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షణకు ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయాలనే లక్ష్యంతో ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మొగుళ్లపల్లి మండలాలలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం కోసం ప్రతి శనివారం ఆర్బిట్రేషన్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని, కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూపాలపల్లి పరిసర ప్రాంతాలు పరిశ్రమల స్థాపనకు అనువైనవి. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించి, ఉపాధి అవకాశాల్ని మెరుగు పరడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రైతులకు వీలైనంత ఎక్కువ మేలు కలిగేలా చేస్తానని తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసు కుంటున్నాం.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పలు పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మహాదేవపూర్ మండలంలో మహిళా శక్తి క్యాంటీన్లను, చెల్పూర్ లో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఎక్కువగా ఉంటాయని, ఆ పథకాల కింద నిధులు వచ్చేలా దృష్టిపెట్టి సద్వినియోగం చేసు కోవాలన్నారు.

జిల్లాలో ఉన్న డిఎంఎఫ్టి నిధులతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కేటాయించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటుచేసి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పని చేస్తున్న ఆయా శాఖల అధికారులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని సూచించారు. సమిష్టితో పనిచేసి జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

సర్వశిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

సర్వశిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ నాల్గో జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించారు.ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా నర్సిరెడ్డి హాజరై మాట్లాడారు. సర్వశిక్ష ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని, ఆ పరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు అన్నిటికీ నిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను క్లియర్ చేయాలని, అన్ని యజమాన్యాల్లో ఉన్న సీనియర్ ఎస్‌జిటిలకు, పిఎస్ హెడ్‌మాస్టర్ ప్రమోషన్స్ కల్పించాలని, ప్రాథమిక పాఠశాలలో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఆ తర్వాత ఎలక్షన్ ఆఫీసర్లుగా వచ్చిన రాష్ట్ర కార్యదర్శులు రంజిత్, మల్లారెడ్డి ములుగు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులుగా పోడెం. సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి వాసుదేవ రెడ్డి,ఉపాధ్యక్షులు జే . వెంకటస్వామి,ఎం. అరుణ,కోశాధికారిగా ఎం. వెంకటస్వామి, కార్యదర్శులు గా కే. చెంచయ్య, ఈ.లక్ష్మీనారాయణ, ఎస్ పాపారావు, కే.రఘురాం, కే.శివరాం,వై. స్వరూప, జి. బాలాజీ, బి. లక్ష్మారెడ్డి,ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా లావుడియా దశ్రు నాయక్, సభ్యులుఎం. హనుమంతు, సమ్మయ్య, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ చెంచయ్య, సభ్యులుగా కే.రఘురాం, పీ.ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఉమ్మడి జిల్లాల మాజీ ప్రధాన కార్యదర్శి బద్దం. వెంకట్రెడ్డి వెంకటాపురం ఎంఈఓ జీ వి వి సత్యనారాయణ, పి జిహెచ్ ఎం, వాసం సాంబశివరావు, జెడ్‌పిహెచ్‌స్ ఏటూరు నాగారం,సీనియర్ కార్యకర్త బుచ్చయ్య, ఎస్ఎఫ్ఐ బాధ్యులు సాంబశివుడు, 9మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు 59 మంది ఉపాధ్యాని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

సీపీఐ(కం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

నవతెలంగాణ-ఏటూరునాగారం(ఐటీడీఏ)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగాఎంపిక చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం వాసు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్నప్పటికీ లోటు బడ్జెట్ పేరుతో సంక్షేమ పథకాల అమల్లో అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. ఎలాంటి తరుగు లేకుండా సన్నధాన్యం కొనుగోలు చేయాలని రైస్‌మిల్లర్లు ములుగు జిల్లాలో అక్రమంగా ఐదు నుండి పది కిలోలు కోత విధిస్తున్నారని తెలిపారు. ధాన్యం కోతలు విధించడం తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేకపోయినా ములుగు జిల్లాలో మాత్రం రైస్ మిల్లర్లు ప్రభుత్వం కుమ్మక్కు అయి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కోతలపై మంత్రి సీతక్క దృష్టి సారించాలన్నారు.రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని అన్నారు. అటవీ హక్కు పత్రాలపై రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, ఎండీ దావూద్, చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను, ఎండీ గఫూర్, సుధాకర్, చిరంజీవి, నరసింహచారి, దామోదర్, సౌమ్య కృష్ణబాబు, మల్లారెడ్డి, చిటమట రమేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీ, కష్ట కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని కారల్‌మార్క్స్ కాలనీ, జవహర్‌నగర్, రాజీవ్‌నగర్, బాంబులగడ్డ సిఆర్ నగర్, శాంతినగర్ కాలనీవాసులకు ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. రాజయ్య, గుర్రం దేవేందర్, ఆతుకూరి శ్రీకాంత్, ఆకుదారి రమేష్, ఆతుకూరి శ్రీధర్, లింగయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





తాడ్వాయి అడవుల్లో మళ్లీ పులి అలజడి

నర్సాపూర్ (పిఏ) వాగులో పులి అడుగులు

చౌలేడు అడవుల్లో ప్రవేశించిందని అంచనా

తాడ్వాయి అటవీశాఖ అధికారి సత్తయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి ఏజెన్సీ అడవుల్లో మరోసారి పెద్ద పులి సంచరించడం ప్రజలను కలవరపెడుతుంది. ఏటా ఇదే సీజన్లో మన అడవుల్లోకి వస్తుంది. 2021-2022లో కనిపించిన పులి.. రెండేళ్ల విరామం తర్వాత మళ్లీ ఇప్పుడు ప్రత్యక్షం కావడంతో ఈ ప్రాంతంలో అలజడి మొదలైంది. రెండు రోజుల క్రితం మండలంలోని పంబాపూర్ అడవిలో రాంపూర్ నార్త్ ఏరియాలో పులిజాడలు కనిపించడంతో అడవి శాఖ అప్రమత్తమైంది. రెండు రోజులు సంచారం కాన రాలేదు. తాజాగా మళ్లీ సోమవారం మండలంలోని నర్సాపూర్ (గౌరారం) కట్టువాగులో పులి అడుగులు ప్రత్యక్షం కావడంతో మళ్లీ అలజడి నెలకొంది. ఇలా రోజుకో ప్రాంతంలో తిరుగుతున్న పులి ఏ మార్గంలో ఎటువైపు వెళుతుందో తెలియాల్సి ఉంది. అయితే మహారాష్ట్రలో ఆధిపత్య పోరు కారణంగా గోదావరి నది దాటి మనగడ కోసమే మన అడవుగల వైపు వస్తున్నట్లు తెస్తుంది. ఏజెన్సీ అడవులు, సరిహద్దు అడవులు చాలా దట్టమైనవని, ఇందులో పులివేట అంతా సులువు కాదని, ఎటువైపు పులి వెళ్తుందో అని అభిప్రాయపడుతున్నట్లు అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఏజెన్సీలో ప్రజలకు కంటి మీద కొనుక్కు లేకుండా భయభ్రాంతులకు గురవుతున్నారు. పులి సంచారంపై ఖచ్చితమైన సమాచారం ఇచ్చి ప్రజల్లో నెలకొన్న ఆందోళనను తొలగించాలని స్థానిక అటవీశాఖ అధికారులను గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-ములుగు

గణపురం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1994-95బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ములుగు మండలం ఇంచర్ల ఏంఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులంతా ఒకరినొకరు ఆప్యతగా పలకరించుకొని ఆలింగనం చేసుకుంటూ సంతోషాలను వెలబుచుకుంటూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనంలో సుమారు 50పూర్వవిద్యార్థులు పాల్గొని చిన్ననాటి స్మృతులను నెమరువేసుకుంటూ పిల్లల విద్యాబుద్ధులు, ఆర్థిక,రాజకీయ నేపథ్యాలు తెలియజేసుకున్నారు. ఒకరికొకరు కలికట్టుగా తొడుండాలనీ,మిత్రుల కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సమస్యలు వచ్చినా అండగా ఉండాలనీ అన్నారు. కొంతమంది తోటి మిత్రులకు ఆర్థిక సహాయం అందజేశారు. 25వేలు గోవిందం జగన్ మోహన్ స్వామి వైఫ్ ఆఫ్ లీల (జంగాలపల్లి), 5వేలు ఎండీ హుస్సేన్ వెలుతుర్లపల్లి 10వేలు శ్రీలత గణపురంలకు అందించారు. కార్యక్రమంలో లింగంపల్లి చందర్ రావు, గిట్ల తిరుపతి, పుప్పాల దీపక్, లావణ్య, రమేష్, అశోక్, శశి తదితరులు పాల్గొన్నారు.



గోనెపెల్లిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని వెంగళాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన గోనెపెల్లిలో సంఘ కాపరి, పాస్టర్ అమ్మ జ్యోతిరాణి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పేదలకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. సర్వ మానవాళి సుఖసంతోషాలతో ఉండాలని, ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినం అతి పెద్ద పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తోలెం కన్నయ్య, సమ్మక్క, పాస్టర్ ప్రవీణ్, తైదల జోసెఫ్, యోషే ఈసం రమేష్, క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజనుల దీక్ష

నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని కోమురంభీం కాలనీ గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చెప్పట్టారు. ఈ దీక్షలు ప్రారంభించిన జీఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు సిఆర్పిసి 145 సెక్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ సెక్షన్ వల్ల గిరిజన కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వాడగూడెం(జీ) సర్వే నెంబర్ 27 భూమిపై, వ్యక్తులపై పెట్టిన 145 సెక్షన్ వెంటనే తొలగించి, సాగు చేస్తున్న కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్, ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, పూనెం మునేశ్వరావు, కొమరం భీం కాలనీవాసులు తాటి లక్ష్మణ్, ఉమేష్, శ్యామల మగ్గయ్య, రమేష్, బిమ్మయ్య, సుశీల, శాంత, సీత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



నవతెలంగాణ-లింగాలఘణపురం

గ్రామీణ పల్లె ప్రాంతాల్లో నిరుపేదలకు ఇళ్లు స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలం సీపీఐ(ఎం) ఏడవ మండల మహాసభను కళ్లెంగ్రామంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. పేదలకు ఇళ్ల స్థలాలు , ఇండ్లు ఇవ్వాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్లు, ధరణి పెండింగ్ పనులను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, బొట్ల శేఖర్, రమేష్ , మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్, గోసంగి శంకర, తూటి దేవదానం, మబ్బు ఉప్పలయ్య, చెన్నూరి రాపోలు సమయ్య, ఎండి.హత్ సుల్తానా, కడారి శీను, సాధుల కళ, పాలమాకుల యాదగిరి, సిరిగిరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకై ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీపీఐ(ఎం) పార్టీ జనగామ జిల్లా మూడవ మహాసభలు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం వేదికగా ఈనెల 27,28 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో సోమవారం పట్టణ కేంద్రంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు మండల కార్యదర్శి మునిగెల రమేష్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ జిల్లాలో ఎల్లవేళలా ప్రజాపోరాటాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. కార్మికులకు సరైన వేతనం అందించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు శాస్త్రీయమైన విద్యను అందించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని చిరువ్యాపారులకు నష్టం చేకూర్చే కార్పొరేట్ లకు లాభం చేకూర్చే మార్ట్, షాపింగ్ మాల్స్ తొలగించాలని పలు సమస్యలపై సీపీఐ(ఎం) పార్టీ పాలకపక్షాల తీరును ఎండగడుతూ ప్రజాపోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజలందరూ సహాయసహకారాలు అందించి సీపీఐ(ఎం) పార్టీకి అండగా నిలవాలని కోరారు.

ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొడేపాక యాకయ్య, ఘనపూర్ పట్టణకార్యదర్శి, మాజీవార్డుసభ్యులు చిలుముల్ల భాస్కర్, శివునిపల్లి గ్రామకార్యదర్శి భూశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామపంచాయితీ పరిధిలో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు తాటికొండ సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల క్షేమం కోరి చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిస్సిగ్గుగా ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. సోమవారం పోలీసులు మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఏడాది కావస్తున్నా నేటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేయడమే కాకుండా అప్పులు చేసి గ్రామాభివద్ధికి పాటుపడిన సర్పంచ్‌లను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈలాంటి ఇబ్బందులకు గురి చేయడం తగ దన్నారు. గత బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామ సర్పంచ్ కథానాయకుడుగా ఉండి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు స్వేచ్ఛ అందిస్తే, ప్రస్తుతం నాటి సర్పంచులను అగౌరపరిచే విధంగా, ప్రజాపాలన పేరిట ప్రజలను వంచిస్తోందని విమర్శించారు.

ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అన్నారు. అరెస్టయిన వారిలో విశ్వనాథపూర్ మాజీ సర్పంచ్ అనుమాల మల్లేశం అన్నారు.

అర్హులందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

నవతెలంగాణ-జనగామ

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సొప్పరి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్లో సిపిఐ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చొప్పరి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు హామీలలో భాగంగా ప్రజా పాలనలో ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకున్న ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. అర్హులందరికీ ఇందిర మ్మ ఇళ్లు నిర్మించి, పేదవారి సొంతింటి కల నెరవేర్చలని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ళు నిరుపేదలకు మాత్రమే చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సొప్పరి శంకర్, పుప్పాల ఐలయ్య, మోటే శ్రీశైలం, గుగులోతు సఖి, కంబాల యాదలక్ష్మి, బైరాబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్నన్ మాచర్ల బిక్షపతి సూచించారు. సోమవారం మండల కేంద్రంలో గల ఓం సార్ ఆసుపత్రిలో డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో 40 మందికి ఉచిత రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ జబ్బులు తేలకుండానే ఆకస్మిక మరణాల సంఖ్య ఎక్కువగా పెరుగుతుందని తెలిపారు. శారీరక శ్రమ ఉండకపోవడంతో కొలెస్ట్రాల్ పెరిగి షుగర్ సమస్య ఎదురవుతుందని వివరించారు. ప్రతి ఇంట్లో షుగర్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ఆకస్మిక మరణాలను అరికట్టేందుకు వైద్య పరీక్షలు చేయించుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. షుగర్, కిడ్నీ పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండేందుకు దష్టి పెట్టాలన్నారు. రక్త లేమి పరీక్షలతో పాటు కిడ్నీ, షుగర్ పరీక్షలు తప్పనిసరి అవసరమన్నారు. ప్రజలు ఆరోగ్యం పై దష్టి పెట్టినప్పుడే సమాజాభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తారని సూచించారు.

జాతీయ సెమినార్‌కు అశోక్ ఎంపిక

నవతెలంగాణ-కొడకండ్ల



కొడకండ్ల మండలకేంద్రానికి చెందిన ఉపాధ్యా యుడు పోగు అశోక్ జాతీయ స్థాయి విద్యా సదస్సుకు మన రాష్ట్రం నుండి ఎంపికయ్యాడు. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(ఎన్సీఈఆర్టీ) న్యూఢిల్లీ వారు నిర్వహించే జాతీయ విద్యా సదస్సుకు మన రాష్ట్రం నుండి ఉపాధ్యాయుడు పోగు అశోక్ ఎంపికయ్యాడు. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులను వివిధ అంశాలపై పరిశోధన పత్రాలు సమర్పించాల్సిందిగా జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ న్యూఢిల్లీ వారు కోరగా అందులో మన రాష్ట్రం నుండి ఉపాధ్యాయుడు పోగు అశోక్ సమర్పించిన పరిశోధన పత్రం హౌ టు ఎన్ హాన్స్ క్రియేటివిటీ అండ్ క్రిటికల్ థింకింగ్ ఇన్ స్టూడెంట్స్ జాతీయ స్థాయి విద్యా సదస్సుకు ఎంపికైనట్లుగా ఎన్సీఈఆర్టీ న్యూఢిల్లీ వారి నుండి మెయిల్ అందజేశారన్నారు. జనవరి 2 నుండి 4 వరకు జరగబోయే ఈ సదస్సుకు హాజరు కావలసి ఉందని ఉపాధ్యాయుడు పోగు అశోక్ తెలిపారు. జాతీయ విద్యా సదస్సు ఎంపికైన ఉపాధ్యాయుడు పోగు అశోక్‌ను రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ అధికారులు, జిల్లా అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, స్థానిక ఉపాధ్యా యులు కొడకండ్ల మండల పద్మశాలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అభినందించారు.

టీబి వ్యాప్తిని అరికట్టేందుకు కృషి చేయాలి

- ములుగు డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు

నిరంతరం టీబి నిర్ధారణ పరీక్షలు చేసి, టీబి వ్యాప్తిని అరికట్టేందుకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జాతీయ టిబి నియంత్రణ ప్రోగ్రాంపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను తయారు చేసి, అవి ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తెలియజేసి, ప్రణాళికల అనుగుణంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిరంతరం టీబి నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. టీబి వ్యాధిగ్రస్తుల నమోదు సంఖ్యను పెంచాలని, టిబి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్‌ను, టీబీ సిబ్బందిని కోరారు. టిబి కేసులకు నిర్ధీత సమయంలో టీబీ మందులను సరఫరా చేసి టీబి వ్యాప్తిని అరికట్టాలని, టీబీ కేసులను పోర్టల్ నమోదు చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్‌కుమార్, జిల్లా తల్లి ఆరోగ్యం, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, జిల్లా టీబి నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, ఏఎంఓ దుర్గారావు, డీపీపీఎం పుల్లూరు సమ్మయ్య, ఎస్టిఎస్ రాజు, చంద్రమౌళి, రవి, పరుశురాం, సాంబయ్య, ఎల్‌టీలు పాల్గొన్నారు.



పోటీల్లో భాగస్వామ్యమే మొదటి విజయం : కలెక్టర్ రిజ్వాన్‌బాషా



ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి సీఎంకప్ 2024 పోటీలు





నవతెలంగాణ-జనగామ

పోటీలో పాల్గొనడమే మొదటి విజయం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం పట్టణంలోని మినీ స్టేడియంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ జమునతో కలిసి కలెక్టర్ సీఎం కప్ జెండాని ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటిల్లో భాగంగా సోమవారం స్థానిక ధర్మకంచ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి పోటీలను ప్రారంభించారు. అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యకి ప్రాధాన్యత ఇస్తూనే విద్యార్థుల మానసిక, శారీరక దఢత్వాన్ని పెంపొందించాలన్న లక్ష్యం తో ప్రభుత్వం సీఎం కప్ 2024 పోటీలను నిర్వహిస్తుందని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్రస్థాయికి వెళ్లి సీఎంకప్ జనగామ జిల్లాకి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు. జిల్లాలో క్రీడకారులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి కావలసిన మౌలిక వసతులను కల్పిస్తూ స్టేడియంను వివిధ క్రీడలకు అనుగుణంగా తీర్చిద్దిద్దామ్మన్నారు. అలాగే ప్రతి కార్యక్రమంలో క్రీడలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నమన్నారు.

గెలుపు, ఓటమిలను ఆలోచంచకుండా ప్రతీ పోటీలో పాల్గొనాలని. అదే మొదటి విజయమన్నారు. అనంతరం వాలిబాల్, బ్యాడ్ మెంటన్, బేస్ బాల్ క్రీడలని డీసీపీతో కలిసి కలెక్టర్ ఆడి ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేం దుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ చేస్తున్న సర్వేప్రక్రియ ను కలెక్టర్ క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని, దరఖాస్తుదారులు. సంబంధిత పత్రాలను ముంద స్తుగా అందుబాటులో పెట్టుకొని సర్వే వేగవంతం అ య్యేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు.

సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటికి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన దవపత్రాలు, అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు, తెల్లరేషన్‌కార్డ్ తదితర పత్రాలను పరిశీలించాలన్నారు. లబ్దిదారుడి తో పాటు ఇంటిపైకప్పు, స్థలానికి సంబంధించిన చి త్రాలను యాప్‌లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లసర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండేవిధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యంపై విచారణ

- ఎస్ఎఫ్ఐ ఫిర్యాదుపై స్పందించిన విద్యాశాఖ అధికారులు

నవతెలంగాణ-జనగామ

పట్టణములోని గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యంపైన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేసిన ఫిర్యాదుకు జిల్లా విద్యాశాఖ స్పందించి విచారణ చేపట్టారు. సోమవారం మండల విద్యాధికారి రాజేందర్ గౌతమి మోడల్ స్కూల్‌కు వెళ్లి అ ధిక ఫీజులు, ఐఐటి, ఈటెక్నో మెడికల్ ఫౌండేషన్, తదితర పేర్ల విషయమై ఎంక్వయిరీ చేశారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు రాలు దాసగాని సుమ పలు విషయాలను ఎంఈఓ కు వివరించారు. ఈ సంద ర్భంగా సుమ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ప్రైవేటు యాజమాన్యాల విద్య హ క్కు చట్టంకి విరుద్ధంగా విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా ర్థులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఫీజు రెగ్యులేటర్ కమిటీని ఏర్పాటు చేయకుండా ఇష్ట రాజ్యంగా వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చట్టాలను తుంగలో తొక్కారన్నారు. తక్షణమే విద్యా శాఖ అధికారులు ప్రతి ప్రైవేటు పాఠశాలను సందర్శించి విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

అలాగే విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే విద్య హక్కు చట్టాన్ని అమలుపరిచేలా చూడాలని అన్నారు విద్యకు చట్టానికి వ్యతిరేకంగా ప్రతి విద్యార్థికి ఎంత ఫీజు అనేది ఒక ఫీజు పట్టిక నోటీస్ బోర్డ్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్ విషయంలో స్పందించిన విద్యా శాఖ అధికారులు అన్ని ప్రైవేటు యాజమాన్యాలపై సందర్శించి చర్యలు తీసుకోవాలన్నారు. 2009 విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా ఉన్న ఐఐటి, మోడల్ ఒలంపిడ్, ఈ టెక్నో అనే పేర్ల బోర్డులతో విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు.



నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై కట్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సుమ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్య, శ్రీనాథ్, మురళికష్ణ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : కలెక్టర్ రాహుల్‌శర్మ

- క్రీడల్లో గెలుపోటములు సహజం : ఎస్పీ కిరణ్ ఖారే



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పి కిరణ్ కిరణ్‌ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి, శాంతికి ప్రతీకఐనా పావురాలను గాల్లోకి ఎగుర వేసీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, గ్రామస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత నెల 27 నుంచి గ్రామస్థాయిలో సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ క్రీడా అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు గ్రామ స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులు గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదిగేలా తయారు చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఎంకప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో సీఎం కప్ పోటీలలో గెలుపొందిన రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

క్రీడల్లో మన జిల్లా కీర్తి ప్రపంచానికి చాటాలని పేర్కొన్నారు. క్రీడలు ఆడటం వల్ల చురుకుదనం ఉంటుందని తద్వారా విద్యలో సైతం రాణిస్తారని తెలిపారు. గెలుపు ఒక మధురమైన అనుభూతి అని, ఓటమితో కుంగి పోకుండా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ గెలుపు ఓటమితో సంబంధం లేకుండా క్రీడాకారులు ఆటల్లో పాల్గొనాలని సూచించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయికి చేరుకున్నందుకు క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా డీఈఓ రాజేందర్, ఎస్‌జిఎఫ్ క్రీడల జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లాలోని ఆయా పాఠశాలల పిఈడి, పిఈటిలు, ఆయా విభాగాల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పూతల సమ్మయ్య, జల్ది రమేష్, జాగరి అజయ్‌యాదవ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేనుపారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్‌దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు



ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం, సర్వేనిర్వహణపై అదనపు కలెక్టర్లు, ఆర్ఓ, ఎంపిడిఓ, ఎంపిఓల తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్లయాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈనెల 31 నా టికి పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి ని యోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు అందిం చేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 90863 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వర కు 10594 దరఖాస్తుల సర్వే పూర్తిచేశామన్నారు.

జిల్లా వ్యాప్తంగా సర్వే కొనసా గుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్‌లైన్ విధానం ద్వారా పం పించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా గ్రామ పంచాయతీ కా ర్యదర్శులను, ఎంపిడిఓలను సంప్రదించాలన్నారు.

అబద్దాలకు అంబాసిడర్ సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ



అబద్దాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబాసిడర్ లాంటి వాడని మాజీ ఉప ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి ఏడవ రోజు చేరుకున్నాయి. ఈ దీక్షలకు డాక్టర్ రాజయ్య సంఘీభావం తెలిపి తమ వెంట బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి అనేక హామీలు ఇచ్చి అమలు చేయడం మరిచిపోయాడన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు.ప్రజలు నమ్మి కాంగ్రెస్‌ను అధికారంలో కూర్చుండ బెట్టారన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ద్రోహం చేశాడన్నారు. ఎన్నికల ముందు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తమ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ తో మాట్లాడి అసెంబ్లీలో చర్చించి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.

అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

ఆర్టీసీ బస్టాండ్ పరిశీలించిన ఈడి కుస్రోషఖాన్

నవతెలంగాణ-జనగామ



ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రోషఖాన్ సంబంధిత అధికారులు, సిబ్బందినీ ఆదేశించారు. సోమవారం జనగామ ఆర్టీసీ డిపోను ఈడి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిపో పరిధిలోని బస్టాండ్‌లో గల స్టాల్స్‌ను పరిశీలించారు. ఎంక్వేరీ వద్ద రిజిస్టర్‌లను పరిశీలించి పలు విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపోలోని మేనేజర్ చాంబర్ కు వెళ్లి అక్కడ రికార్డులను పరిశీలించి పద్ధతిగా రికార్డులను నిర్వహించాలన్నారు. అనంతరం గ్యారేజ్ ని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ డిపో అభివృద్ధి కోసం ప్రతి ఒక్క ఉద్యోగి ఇష్టంతో పనిచేయాలన్నారు. ఈడి వెంట డిపో మేనేజర్ ఎస్.స్వాతి, ఏఈ రాఘవేందర్, సూపరింటెంటెండ్ యాదమనిరావు, అకౌంటెంట్ హరిలాల్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం కృషితో ఉన్నత స్థితికి ఎదగాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



నేటి ఆధునిక కాలంలో యువత స్వయంకృషితో జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎదురుగా దుర్గమ్మ గుడి వద్ద ఓపెన్ హోటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నరామచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, కళ్లెం రమేష్, శ్రీపతియాదగిరి ప్రశాంత్,సందెల రాములు, జర్నలిస్టులు శ్రీనివాస్ రెడ్డి హరి కుమార్, మల్లేశం, వనమైన వెంకటేష్‌గౌడ్, బాల్ నరసయ్య ,భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు బాల, బాలికల ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జిల్లా కబడ్డీ అసోసి యేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చాగల్లులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఈనెల 18న జూ నియర్ బాలురు బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు ని ర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, అధ్యక్షులు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ ప్రధానకార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఎదునూరుఉప్పలయ్య సోమవారం తెలిపారు. బాలికల జట్టుకు ఎంపికైన క్రీడాకారిణిలు ఈనెల 22నహకీంపేట్ స్పోర్ట్స్ పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో బాలుర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27న జనగామ జిల్లాలో నిర్వహించబడే జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 8919073358, 8074305735లో సంప్రదించాలని సూచించారు.

జాతీయ కరాటే పోటీల్లో సహన్ ప్రతిభ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ కుంగ్ ఫూ డూ చాంపియన్ షిప్ ఓపెన్ టూ హాల్, మార్షల్ ఆర్ట్స్ స్టైల్స్ పోటీల్లో పాంనూర్ గ్రామానికి చెందిన వంగ శ్రీనివాస్ కుమారుడు సహన్ అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో రెండవ స్థానం సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఈనెల 15న హైదరాబాద్ యూసుఫ్ గూడ కొట్ల విజయ్ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఈపోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యఅతిథిగా నందిఅవార్డు గ్రహీత ఉత్తమ యాక్షన్ దర్శకుడు, స్టంట్ కొరియోగ్రాఫర్ పీటర్ హైన్ కరాటే పోటీలను ప్రారంభించగా, నేషన్ కుంగ్ ఫు దూ ఫెడరేషన్ అధ్యక్షుడు కంటేశ్వర్, ఫైట్ మాస్టర్లు కార్తీక్, రాజు కలిసి పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభతో రెండోస్థానంలో వంగ సహన్ గెలుపొంది నిలువగా, గ్రాండ్ మాస్టర్ కంటేశ్వర్ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నట్లు కరాటే మాస్టర్లు పెసరు సారయ్య, వంగ శ్రీనివాస్, ల యోలావిద్యా సంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు.

జమాండ్లపల్లిలో సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీలో విలీనమైన జమాండ్లపల్లి గ్రామం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుందని మహ బూబాబాద్ పట్టణంలోని 2, 3వార్డుల్లో ప్రజా సమస్యల అధ్యయనానికి ఇంటింటికి సీపీ ఐ(ఎం) కార్యక్ర మానికి శాఖ కార్యదర్శి ఎలికటి సైదులు, పిట్టల తిరుపతమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్నలు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం ధోరణి వల్లే జమాండ్లపల్లిలో సమస్యలున్నాయని, వార్డులోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సరైన రోడ్డు, సైడ్రైన్ వ్యవస్థ లేక చాలా అధ్వాన్నంగా ఉందన్నారు. కాలనీల్లో సరైన ఇండ్లు లేవు, వ్యవసాయ భూములకు పట్టాలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుండి ఇప్పటివరకు చాలా మంది వితంతువు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు రాక ప్రజలు ఇప్పటి ప్రభుత్వం వైపు వెదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేనిఎడల ప్రజా పోరాటాలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమం జమాండ్ల పల్లి పార్టీ సభ్యులు కాలాని వాసులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

సీపీఐ(ఎం)మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్

నవతెలంగాణ -మరిపెడ



రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించి రైతులకు బోనస్‌తో కలిపి డబ్బులను ఖాతాల్లో జమ చేయాలని సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 16న మరిపెడ మండలం స్థానం చెర్ల ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం) బృందం సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధు మాట్లాడుతూ రోజుల తరబడి కొనుగోలు సెంటర్‌లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టుకుని కాంటాల కోసం లారీల కోసం ఎదురుచూస్తున్నారని, అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా జాప్యాన్ని నివారించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, రైతులు గుండగాని సైదులు, సీత, లింగమ్మ, ముత్తయ్య, రాములు, మంగయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గాలి వారి గూడెంలో..

మరిపెడ మండలం గాలి వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన పలు సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని, సీపీఐ(ఎం) మండల నాయకులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గాలివారి గూడెం దాని శివారు తండాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన సర్వేలో నాయకులు బల్లెం పాపయ్య, కోటయ్య, అప్పయ్య, సైదమ్మ వజ్రమ్మ అనూష తదితరులు ఉన్నారు.

కేసముద్రం స్టేషన్‌లో.. సీపీఐ(ఎం) సర్వే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం స్టేషన్‌లో టౌన్ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) పార్టీ ఇంటింటి సర్వే సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, కేస ముద్రం మండల సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి గొడిషాల వెంకన్నలు మాట్లాడుతూ ప్రజలు గత ఎండాకాలంలో ఉపాధి హామీ పనులు చేసి ఏడు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారుల నిర్లక్ష్యం ఎందుకని వారు ప్రశ్నించారు. తక్షణమే ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలని లేనిఎడల ఉపాధి హామీ కూలీలతో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. కేసముద్రం స్టేషన్ ఐదో వార్డులో కరెంటు స్తంభం నడి మధ్యలో నుండి సీసీ రోడ్డు వేయడం వల్ల కాలనీవాసులకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వేల్పుగొండ సావిత్ర, సోమవారం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలి

విద్యాశాఖాధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాదికారి రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మాధవ పెద్ది గోపాల్‌రెడ్డి, దివంగత మాధవ పెద్ది అనసూయ శేషారెడ్డిల జ్ఞాపకార్థం పెనుగొండ జడ్పీ హైస్కూల్ లోని 10వతరగతి విద్యార్థులకు రూ.15 వేల విలువైన ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అభ్యసన సామర్థ్యాలు నేర్చుకోవడంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రయత్నించాలని, రానున్న పదవ తరగతి వార్షిక ఫలితాలలో మానుకోట జిల్లాను అగ్రభాగాన నిలపాలని అన్నారు. విద్యార్థులు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు చక్కని పేరు తేవాలని ఎంఈఓ కాలేరు యాదగిరి విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, దాత మాధవపెద్ది గోపాలరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ షమినా బేగం, స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి కృష్ణయ్య, గ్రామస్థులు ఉపేందర్ రెడ్డి, వీరస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, గురునాథ రావు,హుస్సేన్, భీముడు, వెంకటగిరి ,భాస్కర్, సత్యం, రవికుమార్, శ్రీనివాస రావు, మల్లేశం, వీరేందర్, భాగ్యలక్ష్మి, విజయ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికి రుణమాఫీ చేయాలి

ఎఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్

నవతెలంగాణ-కురవి:

రాష్ట్ర ప్రభుత్వం రైతు పంట రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆంక్షలు లేకుండా రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ఎఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. కురవి మండలం తట్టుపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు బేతమళ్ళ సహదేవ్ కురవి మండల కేంద్రంలో శాంతియుతంగా చేపడుతున్న దీక్ష సోమవారానికి రెండవ రోజుకు చేరింది. ఈదీక్షకు ఎఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ ఖచ్చితంగా అందేలా చూడాలని కోరారు. ఈ దీక్షకు ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ తాజ్ పాష, ఎఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చారిహరీష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూగులోతు రవి నాయక్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సైయ్యద్ ఖాజా, బీఎస్పి డోర్నకల్ నియోజకవర్గ నాయకులు ఐతం ఉపేందర్, టీడీపీ పార్టీ కురవి మండల అధ్యక్షులు పెరం వీరస్వామి, బీఆర్ఎస్ దళిత ఉద్యమా నాయకుడు కిన్నెర మల్లయ్య, సీపీఐ కురవి గ్రామ కార్యదర్శి తురక రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ గంధశిరి జ్యోతిబాస్, గిరిజన సంఘం నాయకులు మాలోతు కిషన్, రైతులు బేతమల్ల నారాయణ, బానోతు వీరన్న నాయక్, గుంజ రాజు, ధారావత్ క్రాంతి, గుంజ వెంకటరత్నం, దళిత రైతు, జర్నలిస్ట్ సహదేవ్ దీక్ష కు సంఘీభావం తెలిపారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-బయ్యారం:



ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని కొత్తపేట ఎస్సీ కాలనీ చెందిన కడారి రాకేష్ రూ.9,500, గంధంపల్లి బీసీ కాలనీ చెందిన పల్లెపర్తి లక్ష్మి రూ.16,500 చెక్కులను పార్లమెంట్ సభ్యుడు పొరిక బలరాం నాయక్, ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు సొసైటీ డైరెక్టర్ జూలకంటి సీతారామ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య పవీణ్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగావతి గోపాల్, నాయకులు బొమ్మకంటి రాంబాబు, బోడ సాయిక్రిష్ణ, కొల్లిపాక రవి, పుల్లూరి బాలరాజు, ధారా రఘుపతి, ఉల్లోజు సైదులు, మాచర్ల సుక్కయ్య, మరికంటి శ్రీను, గుగులోత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెనువెంటనే తరలించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి, మహబూబాబాద్, మరిపెడ మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. కురవి, మహబూబాబాద్ పట్టణం 11వ వార్డు, భవాని నగర్‌కాలనీ, 16వ వార్డు, రామన్నపేట కాలనీ, మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్‌లైన్ విధానం ద్వారా సమర్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని, సిబ్బందిని ఆదేశించారు. సర్వే వివరాలను నిత్యం ఉదయం, సాయంత్రం పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఇందిర ఇండ్ల సర్వే జరుగుతుందన్నారు. కురవి మండల కేంద్రం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలని సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు, ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో రుచికరమైన భోజనం అందించాలని, మంచి వాతావరణంలో విద్యబోధనలు అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, శ్యామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించాలని, గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు హెల్త్, పౌష్టికాహారం అందించేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. మహబూబాబాద్ పట్టణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్, ఫ్రూట్, ఫ్లవర్ మార్కెట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిప్యూటీ ఇంజనీర్ ఉపేందర్, కురవి ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.





ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్

మరిపెడ:

గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మరిపెడ మండలం లోని ఆయన సుడిగాలి పర్యటన చేశారు, మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో జరుగు తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడంజరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్‌లైన్ విధానం ద్వారా సమర్పించడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని, సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో వెంట సంబంధిత అధికారులు , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర, పంచాయతీరాజ్ అధికారి ధారావత్ సొమ్లు నాయక్, పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, పీఏసీఎస్ సీఈవో నరేష్ , పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం..

కేరళ తరహాలో ఇంటికి రూ.10 లక్షలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ -మరిపెడ

జమిలి ఎన్నికల పేరుతో దేశాన్ని పౌరసత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో సోమవారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం సీనియర్ నాయకులు నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా అలువాల వీరయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలను 23 పార్టీలు 233 మంది ఎంపీలు వ్యతిరేకిస్తున్నా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొండిగా వ్యవహరిస్తూ కేంద్ర ప్రభుత్వం బలవంతంగా బిల్లు పాస్ చేయాలని కుట్రలు చేస్తుందని వీరయ్య ధ్వజమెత్తారు. రూ.2374 కోట్ల దేశ సంపదను దోచుకోని దేశానికి మచ్చ తెచ్చిన గుత్త పెట్టుబ డిదారుడు ఆదానిని కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయడం లేదని వీరయ్య కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. 77 స్వాతంత్ర్య భారతావనిలో బిజెపి అధికారంలోకి వచ్చినాక పదేండ్ల కాలంలో రూ.100 లక్షల కోట్లు అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. ఈ దేశంలో సంపద సృష్టించిన కార్మికులు మరో పక్క అర్థాకలితో అలమటిస్తుంటే దేశాన్ని దోచుకున్న 382 మంది పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇచ్చిందని ఇది ఎక్కడి నీతి అని ఈ దేశం ఎటువైపు పోతుందని ప్రశ్నించారు. రూ.12 లక్షలు కేటాయిస్తే దేశంలో ఉన్న రైతులందరికీ అప్పులు మాఫీ చేయవచ్చని ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఉపాధి కూలీలకు డబ్బులు రాక అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న వ్యవసాయ కూలీలకు దినసరి కూలికి రూ.600 చెల్లించినా రూ.రెండు లక్షల కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తూ ఆర్థిక సంక్షోభం వైపు పాలకులు మళ్లిస్తున్నారని విమర్శించారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పేదోడి ఇంటి కోసం రూ.10 లక్షలు కేటాయించి చెల్లిస్తామని ప్రకటించిన కేరళవామపక్ష ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పినరన్ విజయన్‌కు ఆయన అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజయ్య, జిన్నా లచ్చయ్య, కొండ ఉప్ప లయ్య గ్రామ సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, కామిడ్ల వెంకన్న, జినక సైదులు, జామ్మూర్తి, జిన్నా మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, సుజాత, శ్రీదేవిలు ఉన్నారు.



లోకో మోటివ్ పిరియాడికల్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌ను కలిసిన మజ్దూర్ యూనియన్



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రం, గిరిజన పార్లమెంట్ కేంద్రంలో లోకో మోటివ్ పిరియాడికల్ వర్క్ షాపు (లోకోమోటివ్ పీవోహెచ్) ఏర్పాటు చేయాలని మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రటరీ యుగంధర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం మొబైల్‌లో మజ్దూర్ యూనియన్ బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా యుగంధర్ మాట్లాడారు. గిరిజన జనాభా అధికంగా ఉన్న ఈప్రాంతంలో లోకోమోటివ్ పీవోహెచ్ ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు ఏర్పాటు కావడంతో పాటు మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. మహబూబాబాద్ సమీపంలో ప్రభుత్వం భూమి అందుబాటులో ఉన్న విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి 5 కిలోమీటర్లు సమీపంలో ఉన్న తాళ్ళపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే భూమి కుడా ఉందని వివరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంతంలో నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించే ఇటువంటి ప్రాజెక్టు ఖచ్చింతంగా రావాలని అందుకోసం రైల్వే శాఖ మంత్రిని కలిసి మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. మహబూబాబాద్ జిల్లా బిడ్డగా తన భాద్యతగా తీసుకుని ఏర్పాటు అయ్యేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు, ఆశోక్ రెడ్డి, గద్దం ఆశోక్, శామ్, అజయ్, మజ్దూర్ యూనియన్ నాయకులు భాస్కర్‌రావు, బుర్రి రమేష్, కొండ్రా నాగన్న తదితరులు పాల్గొన్నారు.

19న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

నవతెలంగాణ-గార్ల:

గొల్లకురుమల హక్కుల సాధనకై ఈనెల 19న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. గొల్లకురుమలకు రూ.రెండు లక్షల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సోమవారం గోపాలపురం గ్రామంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే గొల్లకురుమలకు రూ.రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన హామీని మరిచారన్నారు. రాష్ట్రంలో కనీసం పశుసంవర్ధక శాఖకు డైరెక్టర్‌ను, మంత్రిని కేటాయించని పరిస్థితి ఉందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పశువైద్య కేంద్రాలలో మందులు సరిపడా లేక మూగ జీవాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ వైద్య పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన గొల్లకురుమలకు రూ.5 వేల పెన్షన్లు, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్లకాపరులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవింద్, సొసైటి అధ్యక్షుడు వడ్డెపుడి మల్లయ్య, జడ శ్రీను, చీర్ల వెంకన్న, గ్రామ పెద్దలు వై.ఉపేందర్ రావు, గోను వెంకటనర్సు, జె.శ్రీను, పి.చిన్ననాగయ్య, పి.మల్లయ్య, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

రేషన్ కార్డు లేని కుటుంబాలకు కూడా ఇందిరమ్మ సర్వే చేయాలి

నవతెలంగాణ-గార్ల:



మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్న సందర్భంగా రేషన్ కార్డు లేని నిరుపేద కుటుంబాలకు కూడా సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ రవీందర్, ఎంపీడీవో మంగమ్మలకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సోమవారం వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రేషన్ కార్డు లేని రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నారని, అటువంటి అర్హులైన కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా వారి కుటుంబాలను కూడా సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాలకు రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు రైతుబంధు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు లకావత్ శ్రీను, రూనావాల్ వీరన్న, రేషన్ కార్డు లేని బాధితులు వీరన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆలువాల వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా కార్యదర్శి ఆలువాల వీరయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. డిసెంబర్ 16న జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని సోమవారం సందర్శించి వారి దీక్షకు సంఘీభావం తెలియజేసి అనంతరం దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. విద్యాశాఖ సమగ్ర శిక్షణలో అంకితభావంతో పనిచేస్తున్న ఒప్పంద, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కనీసం ఉద్యోగ భద్రత లేకుండా నిజజీవితంలో అనేక ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగ భద్రత లేకుండా జీవిస్తున్నారని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.20 లక్షలు ఆరోగ్య బీమా రూ.10 లక్షలు కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 150 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు రూ.20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వీరయ్య డిమాండ్ చేశారు వారు చేసే పోరాటాలకు ఎల్లవేళలా వ్యవసాయ కార్మిక సంఘం అండదండలు ఉంటాయన్నారు. ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డ్రమ్స్ సీడర్ ద్వారా అధిక దిగుబడులు

మండల వ్యవసాయ అధికారి భాస్కర్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రైతులు వరి పంట పొలాల్లో డ్రం సీడర్ ద్వారా విత్తుకున్నట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని చింతలపల్లి గ్రామ శివారు అచ్యుతండాలో రైతు హరి సింగ్ పొలంలో డ్రం సీడర్ ద్వారా సాగును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రం సీడర్ ద్వారా వరి వేయడం వలన కూలీల కొరతను అధిగమించవచ్చని, విత్తనమోదాందు కూడా 50శాతం తగ్గించవచ్చని, పంట కాలం కూడా పది రోజుల వరకు తగ్గి అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు వ్యవసాయ అధికారి వినయ్‌వర్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

ప్రశాంత వాతావరణంలో ముగిసిన పరీక్ష.

నవతెలంగాణ-మహబూబాబాద్



గ్రూప్ -2 రాత పరీక్షలకు సంబంధించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పరిశీలించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, పాఠశాల, ఫాతిమా హై స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పనిచేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూంకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 21 పరీక్ష కేంద్రాలు పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామంలోని ఐకేపీ, కంబాలపల్లి ప్రాథమిక, వ్యవసాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కె.వీం బ్రహ్మచారి పరిశీలించారు. సోమవారం ఆయన ధాన్యం కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి డబ్బులు పడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈపర్యటనలో ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, కేంద్రాల నిర్వహకులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ -మరిపెడ



విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో పదవ తరగతి విదార్థులకు, మరిపెడ పాఠశాల ఉపాధ్యాయులే దాతలుగా అందించిన స్టడీమెటిరీయల్ ను వారు అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు అకుంఠిత దీక్షతో కృషిచేసి ఉన్నత ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి విదార్థి తనను తాను ఒక ఉపాధ్యాయునిగా భావించి, లిటిల్ టీచర్ కాన్సెప్ట్ తో అభ్యసన కొనసాగించాలన్నారు. తదుపరి విద్యార్థులకు స్టడీ మెటిరియల్‌ను అందించి, వారితో ముచ్చటించి పరీక్షలకు సంసిద్ధులను చేశారు. ఈకార్యక్రమంలో ఎసీజీఈ శ్రీరాములు, ఎంఈవో అనితాదేవి, ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదివిన 94-95బ్యాచ్ విద్యార్థులు సోమవారం పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. విద్యార్థులు అందరూ ఏకమై వారి చిన్ననాటి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. అనంతరం చదువులు చెప్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. అనంతరం మిత్రులకు చేయూత అందించారు. చిన్ననాటి స్నేహితురాలు లీలాకు రూ.25వేలు, అస్సస్‌కు రూ.5000 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రలు తిరుణహరి శశిధర్, పుప్పాల దీపక్ పటేల్, గిట్ల తిరుపతి, లింగపల్లి చందర్‌రావు, ఇమ్మడి సునీల్, రమేష్, అనురాధ, లావణ్య, ఎం డి నజీమా, శ్రీలత, లీలా, ఆకుల సుజాత, విడిదినేని శంకర్, రవి, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



దళితుల ఆమరణ నిరాహార దీక్ష

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

నిరుపేదల కోసం ఏజెన్సీ దళితుల సేవా సంఘం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయం ముందు సోమవారం బిసి ఎస్‌సిఎస్‌టిఇ బిసి వర్గాల పేద ప్రజలకు ప్రభుత్వం నుండి పథకాలు సరిగా అందడం లేదని ఉమ్మడి వరంగల్ రీసన్ మేకల సుమన్ ములుగు జిల్లా కన్వీనర్ తరుణ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఏజెన్సీ దళితుల సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పనపల్లి సుదర్శన్ హాజరై వారికి పూలమాల వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో సీనియర్ నాయకులు సురేష్ మల్యాల మనోహర్ చరణ్ ఏటూరునాగారం మండల అధ్యక్షుడు రాజశేఖర్ కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు రాజులతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్‌పూర్ మండలంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ మండలంలోని ఎడపల్లి గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూల్‌లో ఒక్కరే టీచర్ ఉండగా విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే స్కూలు సమస్యలకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఖాళీగా పోస్టును వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మండల్ కమిటీ సభ్యులు రామ్ చరణ్ సుందర్ రాజ్ మహదేవపూర్ మండల్ గర్ల్స్ హైస్కూల్ ఎస్ఎఫ్ఐ కమిటీ స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-2పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో 17పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా అదనపు ఎస్పీ, డి.ఎస్.పిలు సిఐలు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



మంత్రిని విమర్శించే హక్కు స్థాయి ఎమ్మెల్యేకు లేదు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డికి లేదని టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ఐటీ ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి రమణారెడ్డికి లేదని, ఆదివారం జిల్లా కేంద్రంలో శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండి గండ్ర రమణారెడ్డి నియోజకవర్గంలో చేసిందేమీలేదని విమర్శించారు. జిల్లా కేంద్రానికి ఔటర్ రింగ్ రోడ్డు కోసం శ్రీధర్ బాబు ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని, త్వరలోనే రింగ్ రోడ్డు సాంక్షన్ చేస్తామని అన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ అసమర్ధత వల్ల డబుల్ బెడ్ రూములు లబ్ధిదారులకు ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలనను జిల్లా కేంద్రంలో రమణారెడ్డి నియంత పాలన చేశారని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సత్యనారాయణపై విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని, మంత్రి దుద్దిళ్లను విమర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవాన్, కౌన్సిలర్లు ముంజల రవీందర్, శిరుప అనిల్, చల్లా రేణుక, కాంగ్రెస్ నాయకులు ఖ్యాత రాజు సాంబమూర్తి, అంబాల శ్రీనివాస్, కళ్ళు తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మల్లికార్జునస్వామి బోనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని బెగుళూరు గ్రామంలో ఆదివారం నుండి సోమవారం వరకు ఘనంగా శ్రీమల్లికార్జునస్వామి బెంగుళూరు మల్లన్న బోనాలు జాతర ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం దేవతామూర్తులను ఒగ్గు కళాకారులు పాలకవర్గం ఆధ్వర్యంలో గోదావరి నదిలో పుణ్య స్థానంలో ఆనందం ఆలయంలో ప్రత్యేక పూజలు గజపట్నం పందిరి పట్నాలతో జాతర ప్రారంభమైంది సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మహాదేవపూర్ కాటారం మహాముత్తారం పలిమెల మండల తో పాటు మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాల భక్తులు వేల సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. దేవాలయంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శ్రీపాదట చైర్మన్ శీనుబాబు ఇతర మండలంలోని పలు ప్రముఖ నాయకులు అధికారులు సందర్శించి మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మహాదేవపూర్ ఎస్ఐ కే పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

బోనాల జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మండలంలోని బెగ్లూర్‌లో శ్రీ మల్లికార్జునస్వామి బోనాల జాతర కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని బోనం ఎత్తుకొని మల్లికార్జునస్వామికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయ కులు చల్ల ఓదెలుయాదవ్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను సన్మానించారు.

కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ భర్త మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ మాచర్ల మల్లికమ్మ భర్త సారయ్య (57) సోమవారం ఉదయం హైదరాబాదులోనే నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సారయ్య గతంలో నీటి సంఘం చైర్మన్‌గా, కాళేశ్వరం ఉపసర్పంచిగా ప్రజలకు సేవలందించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఆయన మృతి పట్ల మంత్రి డి శ్రీధర్‌బాబు, మండల కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులు సంతపం వ్యక్తం చేశారు

గ్రూప్-2 పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం జీవంతరావుపల్లిలోని తెలంగాణ మాడల్‌స్కూల్‌లో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్ష కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్‌ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు, అధికారులకు తగు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష పూర్తి అయ్యేలా అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్) పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని పరీక్ష ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని



ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఉన్నారు.

సీఆర్‌టీ ఉద్యోగాలను ఆదివాసీలతోనే భర్తీ చేయాలి

ఐటీడీఏ ఎదుట నిరసన

నవతెలంగాణ ఏటూరు-నాగారం ఐటిడిఏ

సీఆర్‌టీ ఉద్యోగాలను అర్హులైన ఆదివాసులతోనే భర్తీ చేయాలని సోమవారం ఐటీడీఏ కార్యాలయం ముందు తుడుందెబ్బ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరుద్యోగ ఆదివాసీలు నిరసన చేపట్టారు. తమ ఉద్యోగాలుతమ కావాలని, సిఆర్‌టీ నోటిఫికేషన్‌లో జనరల్ అభ్యర్థుకు అవకాశం కల్పించొద్దని తుడుం దెబ్బజిల్లా అధ్యక్షుడు పులుసే బాలకృష్ణ డిమాండ్ చేశారు. జి ఓ 57 ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఉన్న అన్ని ఆశ్రమ పాఠశాలలో ఖాళీగాఉన్న పోస్టులను స్థానిక అర్హత కలిగిన ఆదివాసీ అభ్యర్థులుతో భర్తీ చేయాలన్నారు. తుడుందెబ్బ షెడ్యూల్ ప్రాంతంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక ఆదివాసీ నిరుపేదలకుకు మాత్రమే కేటాయించలన్నారు. పొడుభూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఆదివాసీ విద్యార్థి సంగం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ ఐటిఈడీఏలోని 29 శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఆదివాసులతోనే భర్తీ చేసే నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న



ఐటీడిఏ ఎదుట నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకి ఆదివాసీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు పోడెం బాబు, పాపారావు, నాగేశ్వరావు, విద్యార్థి సంగం నాయకులు ఆలం నగేష్, ఏ టీ ఫ్. నాయకులు సంతోష్ మహిళా సంగం నాయకులు సులోచన, సమంతకమనితో పాటు 70మంది ఆదివాసీ ప్రజల పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయి నుంచి తమ గోల్సు ఎంచుకొని కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని చిట్యాల మండల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ ఆదేశానుసారం ప్రిన్సిపల్ బి శ్రీదేవి అధ్యక్షతన హార్ట్ ఫుల్ నెస్ లైఫ్ ఎక్స్పీరియన్స్ పొటెన్షియల్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ నోడల్ కోఆర్డినేటర్ బి లక్ష్మణ్ డిస్టిక్ కోఆర్డినేటర్ రవీందర్ గంగాధరచారి, సమ్మయ్య హాజరయ్యారు. ఈ ప్రోగ్రాం మూడు రోజులు జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి రోజులో భాగంగా లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు మానసిక ఒత్తిడికి లోను కాకూడదని, ఏ పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ధైర్యం విశ్వాసం రిలాక్స్ పలు విషయాలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గించడానికి విద్యార్థుల రిలాక్సేషన్ చేత మెడిటేషన్ చేయించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులను మోటివేట్



చేస్తూ జీవితంలో ఉన్నత ఆశయాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేడం మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకోసం విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని, ఏ పరిస్థితిలోనైనా కుంగిపోకూడదని సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం

మండలంలో ప్రారంభమైన108 సేవలు

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలానికి 108 అంబులెన్స్‌ను తీసుకురావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సేవలను కొనియాడుతూ సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రఫీ హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 108సేవలకు నిర్లక్ష్యానికి గురైన మొగుళ్లపల్లి మండలం తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పాలనలో కూడా 108సేవలకు నోచుకోక ప్రమాదాల భారీన పడి ఎంతో మంది మరణించినారన్నారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా అత్యవసర చికిత్స కోసం అందుబాటులో అంబులెన్స్ లేక ఎన్నో అవస్థలు పడినట్లు గుర్తు చేశారు. మెరుగైన వైద్యసేవలకై పెద్దాసుపత్రికి వెళ్లడం కోసం వ్యయ ప్రయాసలను ఓర్చుకొని ఇబ్బందుల నెదుర్కొనేవారు కొందరైతే ఆర్థిక స్తోమత లేక,108 సేవలు అందుబాటులో లేని కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారు మరికొందరున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరవకుండా ఎమ్మెల్యేగా గెలుపొందిన గండ్ర సత్యనారాయణరావు పట్టువదలని విక్రమార్కుడిలా మండల ప్రజలపై ఉన్న మమకారంతో ప్రజా పాలనలో



భాగంగా 108 సేవలను మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ఈ నెల 14న నియోజకవర్గంలో పర్యటించిన మంత్రులతో 108 సేవలను ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం మండలకేంద్రంలోని సాంబమూర్తి దేవాలయంలో 108 వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నరేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి నాగరాణి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, బక్కిరెడ్డి, సురేష్ గౌడ్, ప్రసాద్, శ్రీనివాస్, కుమారస్వామి,రాజు, పరుషరాములు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాంటిసోరి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా



నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిపిఎస్సి పర్యవేక్షకులు, చీఫ్ సూపరింటెండట్లు, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్రమ కట్టడాలు తొలగించాలి

ఐటీడీఏ పీఓకు వినతి

నవతెలంగాణ-వెంకటాపురం

వాజేడు మండలం చేరుకురు గ్రామంలో చెక్‌డ్యాం కాలువను ఆక్రమించిన గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఏఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహమూర్తి ఐటీడీఏ పి.ఓ చిత్రమిశ్రాకు వినతిపత్రాన్ని అందజేశారు. సుమారు చెరువు కాలువ 100ఎకరాలకు పైగా ఆక్రమించి కట్టడాలు చేస్తున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీని వల్ల రైతుల పంట పొలాలకు నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో అమల్లోకి వచ్చిన కొత్త మెనూ సక్రమంగా అందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు ఉన్నప్పటికీ బ్యాంక్ అధికారులు పంట రుణాలు ఇవ్వడం లేదని రైతులు ప్రాజెక్ట్ అధికారి ముందు తమ గోడు వెళ్ళబుచ్చారు. ఎస్టీ కమ్యూనిటీహాల్ మంజూరు చేయాలని, కలిపాక ముత్తారం గిరిజన గ్రామాల పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ ప్రాజెక్ట్ అధికారిణి కోరినారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంజ మహేష్, రవి, యుగంధర్, గిరిజన రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య

నవతెలంగాణ-మంగపేట

ప్రజల శ్రేయస్సును చేకూర్చే పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు కట్టుబడి పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయనతో మాట్లాడారు. ఉచిత విద్యుత్ మొదలుకుని వసతి గృహాల విద్యార్థులకు మెనూలో పోషకాహారం పెంచడం వరకు సంక్షేమమే ప్రధాన అజెండాగా కాంగ్రెస్ పార్టీ పని చేసిందని తెలిపారు. వసతి గృహాల్లో ఉండి చదువుకునే పేద విద్యార్థులకు పోషకాహార లోపం లేకుండా మెనూలో పలు అంశాలను పెంచిన రాష్ట్ర



ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను ప్రజలకు చేరువచేసి ఎన్నికల హామీలను అన్నింటిని నెరవేరుస్తుందని తెలిపారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తల్లి,తండ్రి లేని అనాధ యువకుడు జంగం సురేష్ వ్యక్తిగత కారణాల వల్ల సోమవారం ఉదయం ఉరేసుకుని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా గంథాలయ సంస్థ చైర్మెన్ బానోత్ రవించదర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా దహన సంస్కారాల కోసం మృతుడి బంధువులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి,శ్యామ్ రావు, గోల్కొండ రవి, దేవేంద్రాచారి పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కొడిశల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. డిప్యూటీ డైరెక్టర్ (డిడి) ఎస్ పండు, హెచ్‌ఎంగా మహేష్, ఈఎన్‌ఎంగా వరుణ్ సందేశ్, మరో 15మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం తోలెం దేవదాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సజనాత్మకత వెలిగి తీసేందుకు ఇలాంటి ఉపకరిస్తాయని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలని, విద్య ఒక్కటే మనల్ని సమాజంలో ఉన్నత స్థాయికి నిలబెట్టగలదని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తమ ప్రతిభాపాటవాలతో తరగతులు నిర్వహించారు. విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే ప్రదర్శనలతో అలరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డిప్యూటీ వార్డెన్ చందా కోటేశ్వరరావు, రవీందర్, జగపతిబాబు, చొక్కా రావు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, సోలం సాంబయ్య, అల్లెం అశోక్ కుమార్, కృష్ణయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మామిడి మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ప్రముఖ శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానకు వచ్చే భక్తులకు అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా మామిడి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ రేంజ్ ఆఫీసర్ ఆర్ రవి కాళేశ్వరం సెక్షన్ ఆఫీసర్ ఆనంద్, ముక్తి వనం పార్క్ సెక్షన్ ఆఫీసర్ తిరుపతి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
మంగళవారం డిసెంబర్ 17, 2024 www.navatelangana.com

మహబూబాబాద్



కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

టీయూసీఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

ఆటో, మోటారు రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని టీయూసీఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో, మోటారు రంగాల రెండో మహాసభల పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా ఆటో, మోటారు రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ఆటో, మోటారు రంగాల కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇస్తానన్న 12 వేల జీవనభృతిని తక్షణమే అమలు చేయాలని, ఉపాధి కరువై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా మోటార్ వాహన చట్టాన్ని సవరించి కార్మిక వర్గానికి తీవ్ర భారాన్ని మోపుతున్న మోడీ సర్కార్ విధానాలను కార్మిక వర్గం అర్థం చేసుకొని దానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటారు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవమహాసభ డిసెంబర్ 22న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందన్నారు. ఆటో మోటార్ క్యాబ్, లారీ, ట్రాక్టర్, డీసీఎం తదితర వాహనాలు నడిపే డ్రైవర్స్ పెద్ద ఎత్తున హాజరై భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను చేపట్టనున్నారని రవి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు చిలక మల్లేష్, సంపత్, కృష్ణ, యాకయ్య కుమార్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ నాయకుల ముందుస్తు అరెస్టలు..

నవతెలంగాణ-గార్ల:



అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు, విద్యార్థి, యువజన ఉద్యమాలను ఆపలేరని పీవైఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.గణేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని, రాష్ట్రంలో విచ్చలవిడిగా రగులుతున్న గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తలపెట్టిన చలో హైదరాబాదు కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు పీవైఎల్ నాయకులను సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ రంగ వైద్యాన్ని పటిష్ఠ పరచాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడిని నియంత్రించాలని, శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరిపి తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న పీవైఎల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా పోలీసులు అరెస్టు చేసిన పీవైఎల్ నాయకులను విడుదల చేయాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో మండల కార్యదర్శి బానోతు మంగిలాల్, నాయకులు కృష్ణచారిలు ఉన్నారు.

దొడ్డు రకం ధాన్యానికి బోనస్ చెల్లించాలి



నవతెలంగాణ-ఇనుగుర్తి

కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు రకం దాన్యం అమ్ముతున్న రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐకేఎస్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్యఅన్నారు. మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రం వద్ద ప్రతినిధి బందంతో సోమవారం పరిశీలన చేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం మీద రైతు పండించిన 11 రకాల పంటలకు బోనస్ ఎందుకు ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు. తేమ పేరుతో రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద వారాల కొద్ధి నిరీక్షణ చేసేటట్టుగా చేయటంసరి కాదని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా శాశ్విత ప్రాతిపదికన నీడ, మంచినీరు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. తూకాలు వెనువెంటనే చేస్తూ ధాన్యాన్ని తరలించాలని ట్రాన్స్పోర్ట్ ఖర్చులు రైతులకు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యులు కందాల రంగయ్య తో పాటుగా వెంకన్న ,యాకూబ్, రవి, చారి ,సరోజన, యాదయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హకీస్టిక్స్ పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌కు చెందిన హాకీ క్రీడాకారులకు నూతన వధూవరులైన సాయి సాకేత్-కీర్తన లు రూ.8 వేల విలువైన హాకీ స్టిక్స్ బహూకరించారు. కేసముద్రం స్టేషన్‌కు చెందిన రావుల పరమేశ్వర్ (చిన్ని)-నర్మద దంపతుల కుమార్తె కీర్తన వివాహం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పెండ్లి అశోక్-అనిత దంపతుల కుమారుడు సాయి సాకేత్‌తో ఈనెల 14వ తేదీన జరిగింది. వివాహం పురస్కరించుకొని నూతన వధూవరులు తమకు క్రీడలపై ఉన్న మక్కువతో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సోమవారం క్రీడాకారులకు హాకీ స్టిక్స్ అందజేశారు. ఈసందర్భంగా నూతన వధూవరులను కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, పాఠశాల పీడీ కొమ్ము రాజేందర్ తోపాటు పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రావుల మురళి, రావుల రమేష్, నాగనబోయిన వెంకటేశ్వర్లు, ముత్యాల శివకుమార్, తోట మధుసూదన్, తేరాల శ్యాం కుమార్, రావుల గంగాధర్, అల్లం సురేష్, షేక్ సఫ్దర్ అలీ తోపాటు పలువురు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

యశోద పార్థివదేహానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ నివాళి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలం అన్నారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కదిరే ప్రకాష్ తల్లి కదిరి యశోద మృతి చెందగా వారి పార్థివదేహానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు వారితోపాటు బండారు దయాకర్, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, గండి శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్

నవతెలంగాణ-వరంగల్



నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి.గోవర్ధన్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, నీతి, నిజాయితీతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఎస్సైకి సూచించారు.

దేశ సంపదను పెట్టుబడుదారులకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నవతెలంగాణ-వరంగల్



ప్రజలందరికీ చెందాల్సిన దేశ సంపదను ఆదానిఅంబాని లాంటి బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతూ కష్టజీవుల హక్కులను కాలరాసే విధానాలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. సమరశీల పోరాటాల ద్వారానే వినాశనకర విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సోమవారం ఆలిండియా సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈధర్నాను ఉద్దేశించి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మెజారిటీ తగ్గించి బీజేపీ మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదని చెప్పారు. పాలకుల దోపిడి విధానాలను నిరసిస్తూ కార్మిక హక్కుల సాధనకై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎఐసీటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు జగదీశ్వర్, అధ్యక్షుడు మహమ్మద్ మసూక్, మంద రవి, కుసుంబ బాబు రావు, తదితరులతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్

వ్యాకరణ స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-వర్ధన్నపేట

విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో చమక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఆంగ్ల వ్యాకరణ (స్పోకెన్ ఇంగ్లీష్) పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ నిర్వాహకులు చమక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, విద్యావేత్త ప్రొఫెసర్ మహమ్మద్ ఆజామ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే చదువు ద్వారానే ఏలక్ష్యాన్నయినా నెరవేర్చగలరన్నారు. భవిష్యత్తులో ప్రపంచంతో పోటీ పడాలంటే ఇంగ్లీష్ అనేది అత్యవసరమైన పరిస్థితి అని ఆంగ్లజ్ఞానంతోటే తమ లక్ష్యాలను నెరవేర్చుకోగలరని విద్యార్థులకు సూచించారు. చమ్మక్ ఫౌండేషన్ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నేడు క్రీ.శే.విద్యావేత్త వెంకట్‌నారాయణ జ్ఞాపకార్థం పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చి కంప్యూటర్‌పై అవగాహనతో కోడింగ్ లాంటి కోర్సులు విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే అవగాహన కలిగి ఉండాలని, భవిష్య విద్యా విధానానికి తగ్గట్టుగా విద్యను అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ చెంగల శ్రీలత, ఉపాధ్యాయులు, యువజన నాయకులు మరిపెల్ల సందీప్, రాజు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, పలువురు పాల్గొన్నారు.

బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా రాముడు నియామకం

నవతెలంగాణ-గీసుకొండ



గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన మాడిశెట్టి రాముడు గ్రామ పార్టీ అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా రాముడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అవకాశాన్ని కల్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాళీప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అనుదినం కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కూతురు రాజు, జాన్ విక్రమ్, రాజేష్, బాలరాజు, సాంబ రాజు, లక్ష్మణ్, అనిల్, రాజేష్, రాజు, నాగరాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్చి 5 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు జనవరి 29న నైతికత మానవ విలువలు (పాత విద్యార్థులకు), జనవరి 30న పర్యావరణ విద్య, జనవరి 31న ఇంగ్లీష్ ప్రాక్టికల్స్(ప్రథమ సంవత్సరం), ఫిబ్రవరి 1 న ఇంగ్లీష్ ప్రాక్టికల్స్(ద్వితీయ సం)3 నుండి 22 ఫిబ్రవరి సైన్స్ఒకేషనల్ ప్రాక్టికల్స్, మార్చి 5 నుండి - వార్షిక పరీక్షలు ఉంటాయని వరంగల్ డీఐఈఓ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని సూచించారు. ఉన్న సమయాన్ని పూర్తిగా చదువు కోవాడనికి కేటాయించుకోవాలన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం



నవతెలంగాణ-పెద్దవంగర:

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని దేవాలయాల్లో అయ్యప్పస్వామి మాలధారణ భక్తుల ఇరుముడి మహోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. బొమ్మకల్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో 11 మంది అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టించుకుని, శబరి యాత్రకు బయలుదేరారు. అనంతరం భక్తులు అయ్యప్ప స్వాములు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అయ్యప్పలు పొడిశెట్టి సైదులు గౌడ్, రంగు అశోక్, బీసు విష్ణు, బీసు మురళి, జాటోత్ వేణు, గిరగాని బాలు, బీసు నాగరాజు, నిమ్మల బాలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను 31 లోపు పూర్తి చేయాలి

ఎంపీడీవో మాలోతుశంకర్ నాయక్



నవతెలంగాణ - పర్వతగిరి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఈనెల 31 లోపు పూర్తి చేయాలని ఎంపీడీవో శంకర్‌నాయక్ సూచించారు. మండలంలోని ఏనుగల్లు, చింత నెక్కొండ, సీకే తండా, ఎబీతండా, ఇస్లావత్‌తండా, పర్వతగిరి గ్రామాలలో సోమవారం ఎంపీడీవో మాలోతు శంకర్‌నాయక్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సర్వేయర్లకు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు పలు సందేహాలను నివృత్తి చేసి రోజుకు 50 ఇండ్లను తప్పనిసరిగా పూర్తి చేయవలెనని సూచించారు. ఈ ఆదేశాల ప్రకారం ఈ డిసెంబర్ 31లోపు సర్వేను పూర్తి చేసి అందించాలని వారికి సూచించారు. ఈకార్యక్రమం లో ఎంపీవో పాక శ్రీనివాస్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గుగులోతు యాకూబ్‌నాయక్, మామిడి సరిత, కుడికాల రమాదేవి, రఘు స్థానికులు ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రేపు మిషన్ భగీరథ వాటర్ నిలిపివేత

నవతెలంగాణ - పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రానికి నేడు, రేపు మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని నిలిపివేస్తున్నట్లు ఎంపీడీవో, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ ఎం.శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రఘులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మసాగర్ నందు మిషన్ భగీరథ మేంటెనెన్స్ పనులలో భాగంగా ఈ నెల 17, 18 తేదీలలో (రెండురోజులు) వాటర్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజలు గమనించి సహకరించాలని వారు కోరారు.

ఇల్లంద బూత్ కమిటీ ఎన్నికను పరిశీలించిన కొండేటి శ్రీధర్

బూత్‌కమిటీల అధ్యక్షులు ఎన్నిక



నవతెలంగాణ-వర్ధన్నపేట


గ్రామాలలో బూత్ స్థాయి కమిటీల ఎన్నికలను ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పరిశీలించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బూత్ స్థాయి కమిటీ అధ్యక్షులను సోమవారం ఎన్నుకున్నారు. ఈకమిటీల నిర్మాణం జరుగుతున్న తీరుపట్ల మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎన్నికలను పరిశీలించి పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పని చేయాలని కోరారు బూత్ కమిటీల అధ్యక్షులను ఎన్నుకున్నారు. 222 బూత్ అధ్యక్షుడిగా కార్తీక్, 223 బూత్ అధ్యక్షుడు సట్ల అనిల్, 224 బూత్ అధ్యక్షులు కొట్టూరి రవి, 225 బూత్ పోశాల సురేష్‌లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్, బుచ్చిబాబు, వెంకటేశ్వర్లు, దూడయ్య, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు నాంపల్లి యాకయ్య, నరసింహారెడ్డి, మంచె సాయిలు, దూడయ్య, సాంబయ్య సురేష్, సట్ల భిక్షపతి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండేటి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అయ్యప్ప స్వాముల ఘనంగా నగర సంకీర్తన సోమవారం చేపట్టారు. పిరంగడ నుంచి రామాలయం వరకు భక్తిశ్రద్ధలతో స్వాములు భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో అయ్యప్ప స్వామిని స్తుతిస్తూ నగర సంకీర్తన చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ స్వాములతో కలిసి సంకీర్తనలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు 3వ వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు అయ్యప్ప స్వాములు పట్టణ ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆన్‌లైన్ బెట్టింగ్.. రూ.లక్షల్లో మోసం..!

రూ.8 లక్షల నష్టంతో పురుగుల మందు తాగి యువకుడు మృతి

నవతెలంగాణ-వర్ధన్నపేట



రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో అనేకమంది అమాయకులు మోసపోయి వారి ప్రాణాలు అర్ధాంతరంగా వదులుతున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో నెలరోజుల వ్యవధిలోనే ఇద్దరు వ్యక్తులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఓయువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌తో మోసపోయి రూ.ఎనిమిది లక్షలు నష్టం రావడంతో చెప్పుకోలేక అప్పుల పాలై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలం బండౌతాపురంలో జరిగింది. గత నెల రోజుల క్రితం వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామంలో ఆన్‌లైన్ గేమ్ తోనే బత్తిని గణేష్ (25)బీటెక్ విద్యార్థి హైదరాబాద్‌లో రూ.ఐదు లక్షలు పోగొట్టుకుని కళాశాల ఫీజు కట్టలేక ఇంట్లో చెప్పుకోలేని స్థితిలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలం బండౌవుతపురంలో సోమవారం మరో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్ధన్నపేట మండలం బండౌతాపురం గ్రామానికి చెందిన మరుపట్ల సోమయ్య-యాకమ్మ లకు చెందిన మరుపట్ల అనోకు (25) స్థానికంగా ఉన్న పెట్రోల్ పంప్‌లో పనిచేస్తున్నాడు. ఆన్‌లైన్ గేమ్‌లతో డబ్బు సంపాదించవచ్చని ఆశతో సోషల్ మీడియాలో అమాయకులను నమ్మించి పోస్టులను పెడుతున్న తీరుకు ఆకర్షితులై మరుపట్ల అనోక్ గత రెండు సంవత్సరాలుగా ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటయ్యారు. పలుసార్లు నగదు పోవడం రావడం గమనిస్తూనే ఎక్కువగా వస్తున్నాయని ఆశించి పెట్రోల్ పంపులో పనిచేస్తూ వస్తున్న జీతంతో పాటు రోజువారి ఇంట్రెస్ట్‌కు తీసుకోనైనా సరే డబ్బులు ఆన్‌లైన్‌లో పెట్టుకుంటూ మొదటగా రూ.10 వేలు ఆపైన రూ.20 వేలు, రూ.50,000, ఆపైన పెడుతూ ఆన్‌లైన్ డబ్బులు పోగొట్టుకున్నాడు. ఓ వ్యక్తిని పూర్తిగా నమ్మాడు ఇటీవల విజయవాడ సమీపంలో ఓ వ్యక్తి ఆన్‌లైన్‌లో పరిచయమయ్యాడు. రూ.ఐదు లక్షల వరకు అతనికి పంపి మోసపోయినట్లు తెలిసింది. సదరు ఆన్‌లైన్ మోసగాడు మొబైల్ నెంబర్ మార్చి మరుపట్ల అనోక్‌కు కొత్తగా పరిచయమైనట్లు మళ్లీ మాయ మాటలు నమ్మబలికాడు. అప్పటికే పసి కట్టిన బాధితుడు తనకు డబ్బులు ఇవ్వాలని అడుగగా అతను వాయిదా వేస్తూ స్పందించకపోవడంతో బాధితుడు, కుటుంబ సభ్యులు, బంధువులు కొందరు విజయవాడ సమీపంలో ఉన్న ఆన్‌లైన్ మోసగాడైన అతనిని కలిసి గట్టిగా డిమాండ్ చేయడంతో సమయం ఇచ్చి మీ డబ్బులు పంపిస్తానని మెల్లగా జారుకున్నారు. సదరు మోసగాడు మొబైల్ నెంబర్ మార్చి స్పందించక పోవడంతో బాధితుడికి ఎలాంటి న్యాయం జరిగక మోసపోయానని గ్రహించి సోమవారం ఫోన్‌లో డబ్బులు కొట్టాలని అడిగాడు. డబ్బులు ఇవ్వకపోతే తాను పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడతానని, నీమూలంగా తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సెల్ఫీక్షన్ ద్వారా వీడియో పంపి మృతుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హుటాహుటిన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తల్లిదండ్రులకు చేతికి అందాల్సిన కుమారుడు ఆన్‌లైన్ మోసాలకు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోయాడని తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగారు. మొత్తం రెండు సంవత్సరాలలో రూ.8 లక్షలకు పైగా పోగొట్టుకున్నట్లు తెలిసింది. ప్రభుత్వం ఆన్‌లైన్ గేమ్‌ను నిషేధించాలని, ఆన్‌లైన్ గేమ్‌లతో పలుచోట్ల అనేకమంది విద్యార్థులు, యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.

పేలుడు పదార్థాల పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగరంలో అక్రమంగా నిల్వ చేసిన పేలుడు పదార్థాలు పట్టుబడ్డాయి. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల మేరకు వరంగల్ ఉర్సుగుట్ట వద్ద గల బీరన్నకుంటలో నమ్మ దగిన సమాచారం మేరకు శివరాత్రి అనిత ఇంటిలో అనుమతి లేకుండా అక్రమంగా ప్రేలుడు పదార్థాలు నిల్వ చేసినట్టు సమాచారం. టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందడంతో మిల్స్ కాలనీ, పోలీసులు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సయుక్తంగా దాడి చేసి జెలెటిక్ స్టిక్స్ 74, డిటోనేటర్స్ 100, ఫ్యూజ్ లు 53 స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను శివరాత్రి అనిత ఉర్సుగుట్ట భీరన్నకుంట, వరంగల్‌ను తగు చర్య నిమిత్తం మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారని తెలిపారు. దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ సార్ల రాజు, ఆర్ఎస్సై భానుప్రకాశ్ పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి: సీఐ

నవతెలంగాణ - పర్వతగిరి

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మీ ఉజ్వల భవిష్యత్తు కోసం ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని పర్వతగిరి సీఐ రాజగోపాల్ అన్నారు. పర్వతగిరి మండలం లోని చౌటపల్లి లో సోమవారం సాయంత్రం పోలీస్ జాగృతి బృందం చేత కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సామాజిక అంశాలపై కళా ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ రవీందర్‌రెడ్డి, సిబ్బంది ఎస్.రాజు, బాబురావు, కళాజాత బృందం సభ్యులు నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్ సింగ్, నారాయణ, శ్రీనివాస్, విక్రం రాజు, చిరంజీవి తదితరులు

గొర్రెల మందపై కుక్కల దాడి

15 గొర్రెలు మృతి.. రూ.2 లక్షలు నష్టం..

నవతెలంగాణ - నెక్కొండ

మండలంలోని రెడ్లవాడ గ్రామంలో సోమ వారం గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. బాధితుడు మేకల శ్రీనివాస్ తెలపిన వివరాల ప్రకారం ఇంటిముందు రేకుల షెడ్డులో ఉన్న గొర్ల మందపై రాత్రి సమయంలో కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందాయన్నారు. గొర్రెల మృతితో తనకు రూ.2 లక్షల వరకు నష్టం జరినట్లు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారమిచ్చి శ్రీనివాస్‌ను ఆదుకోవాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ డిమాండ్ చేశారు.

ఓసి-2 లో 55వ రక్షణ భద్రతా పక్షోత్సవాలు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసి-2 గనిలో సోమవారం 55వ రక్షణ భద్రత పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గని తనిఖీ బందం కమిటీ కన్వీనర్ ఎన్. వెంకటేశ్వరరావు జీఎం డైరెక్టర్ (ఆపరేషన్స్), ఏరియా యాక్టింగ్ జీఎం వెంకట్రాంరెడ్డి తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో భద్రతా నిబంధనలను పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు గనిలోని వివిధ ప్రదేశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కే.హెచ్.ఎన్ . గుప్తా జీఎం సేఫ్టీ- ఆర్జీ రీజియన్, గని మేనేజర్ కష్ణ ప్రసాద్, కేటికే ఓసి-2 ప్రాజెక్ట్ ఇంజనీర్ కష్ణయ్య, సేఫ్టీ ఆఫీసర్ నజీర్, ప్రశాంత్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ రమేష్, ఐ ఎన్ టి యూసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత్ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ-టేకుమట్ల

మొగుళ్లపల్లి మండలంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ నుండి కస్టమర్ల అనుమతి లేకుండా వారిని చిట్యాల మండలంలోని వెంచరామిలో కొత్తగా ఏర్పడ్డ శాఖకు బదిలీ చేసి ప్రభుత్వ సబ్సిడీ అందకుండా చేస్తున్న వెంచరామి శాఖ భారత్ గ్యాస్ ఏజెన్సీని గుర్తింపును వెంటనే రద్దు చేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేసారు. ఏజెన్సీ రిజిస్ట్రేషన్ మొగుళ్లపల్లి శాఖలో ఉన్నప్పుడు సబ్సిడీ డబ్బులు అందగా, వెంచరామి శాఖకు బదిలీ చేయగానే సబ్సిడీ రాక పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి గ్యాస్ ఏజెన్సీపై విచారణ జరిపించి బాద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితుల పక్షాన ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడిగా రవీందర్

నవతెలంగాణ-గణపురం

దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన పరుష రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో జిల్లా వికలాంగుల అధ్యక్షులు కోడారి సారయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పరుష రవీందర్, ఉపాధ్యక్షులుగా అట్యాపురం బిష్మాచారి,చాడ కృష్ణస్వామి, రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా పూజరి రవీందర్,సహాయ కార్యదర్శి గా భూక్య హరిలాల్, ప్రచార కార్యదర్శిగా గజ్జెల తిరుపతి, కోశాధికారి గా కుక్కముడి లింగయ్య, గౌరవ అధ్యక్షులుగా సిరికొండ కృష్ణ, సభ్యులుగా దుబ్బ సరోజన, రామమూర్తి, రాజయ్య, రాగయ్య, సాంబయ్యలు ఎన్నికయ్యారు.

పలిమెల శివారులోని భూములపై న్యాయ విచారణ జరిపించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని పలిమెల శివారులో గల 102ఎకరాల భూమిపై న్యాయ విచారణ జరిపించి న్యాయం చేయాలని పలిమెల రైతులు జిల్లా సోమవారం కలెక్టర్ రాహుల్‌శర్మకు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 50ఏండ్లుగాకాస్తు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ భూములను తమకు తెలియకుండా దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఆవేదన వ్యక్తంచేశారు. రెవెన్యూ కార్యాలయంలో కాకుండా సొంత అడ్డాలో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని,తమకు పట్టాలు రాకుండా అడ్డుపడుతూ అక్రమ రిజిస్ట్రేషన్ చేయించిన వారిపై చర్య తీసుకొని తమ భూములను అప్పగించాలని కోరారు.



గోవులకు పశుగ్రాసం వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు సోమవారం మండల కేంద్రానికి చెందిన పుప్పాల లక్ష్మి-రాజయ్య దంపతులు పశుగ్రాసాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోవులకు పశుగ్రాసం అందజేసిన పుప్పాల లక్ష్మి-రాజయ్య దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

ఈ నెల 22,23న తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-తాడ్వాయి



ఈ నెల 22, 23న ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించనున్న తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేష్ కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుడుందెబ్బ గడిచిన రెండేండ్లలో అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం, ఆదివాసీలకు పోడు హక్కు పత్రాల పోరాటాలు, భూ బదలాయింపు నిషేధిత చట్టం(1/70) ప్రకారం వడ్డీ వ్యాపారం, గిరిజనేతరుల అక్రమ భూ పోరాటాలు, ఆదివాసీ ప్రాంతాలలో ప్రభుత్వ నిర్వహిస్తున్న అక్రమ వలసలకు వ్యతిరేకంగా, ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కొరకు పోరాటం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కొరకు, మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిపై ఆదివాసీ ప్రజల పక్షాన నిలిచి మనుగడ పురోగతి కోసం చేసిన సంక్షేమ విధుల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఆదివాసి మహాసభలను ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మహిళ, ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల



ఏబిసిడి వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి జిల్లా నాయకులు నేరెళ్ల ఓదేలు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపేట గ్రామా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు తెలిపారు. నేరెళ్ల ఓదెలు మాదిగ విచ్చేసి మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన గ్రామ కమిటీ నిర్మాణంలో భాగంగా గ్రామ కమిటీ లు నిర్మాణం కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీలు ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ మహిళా కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మాలలకు కొమ్ముకాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎలక్షన్లలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొత్తపేట గ్రామ కమిటీమహిళా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యదర్శి కటుకూరి మొగిలి ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ లుఅనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్



కరీంనగర్ జిల్లా హుజరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్లో 160, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల(బాలికలు) లో 72, జడ్.పి.హెచ్. ఎస్ గర్ల్స్ మహదేవ్‌పూర్‌లో 74, జడ్పీహెచ్ఎస్ బొమ్మపూర్‌లో 12, అంబటిపల్లిలో 17 మొత్తం 336 పరీక్ష ప్యాడ్‌లను విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ కాళేశ్వరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ కన్నతల్లి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం అభినందనీయం అని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి అన్నపూర్ణ, ట్రైబల్ స్కూల్ ఇన్చార్జ్ పి.సునీత, జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ మహదేవ్పూర్ హెచ్ పి సరిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన ప్రజారగ్‌జోళ్ యాత్ర

మల్లంపల్లిలో ఆహ్వానం పలికిన సేవాలాల్ సేన

నవతెలంగాణ-ములుగు

జిల్లా అధ్యక్షులు పోరిక రాహుల్‌నాయక్ అధ్యక్షతన సోమవారం ప్రజారాజోల్ యాత్ర ములుగు జిల్లాకు చేరుకున్న సందర్భంగా మల్లంపల్లిలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు గుగులో సంతోష్ నగర్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య జంపన్న ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టినట్టు తెలిపారు. ప్రజా రగ్ జోళ్‌యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగా రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్ సేవాలాల్ సేన రైతు విభాగ అధ్యక్షుడు భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సన్నధాన్యం విక్రయించిన రైతులకు బోనస్

పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్నదాన్యం విక్రయించిన ప్రతి రైతుకు బోనస్ వస్తుందని తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఇప్ప మొండయ్య అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తాడిచెర్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్నారు. ఇప్పటికే 281క్వింటాల్ ధాన్యానికి రూ.1.40.500 ఇచ్చిందని తెలిపారు.

బైక్‌పై నుండి పడి హెల్త్ అసిస్టెంట్ కు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-తాడ్వాయి

ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో మేడారం- పస్రా రహదారిపై మేడారం హెల్త్ అసిస్టెంట్ చేల తిరుపతయ్య బైక్ పై నుండి పడి తీవ్ర గాయాల పాలైన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం నర్సాపూర్(పిఏ) గ్రామానికి చెందిన చేల తిరుపతయ్య హెల్త్ అసిస్టెంట్‌గా తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మేడారం సబ్ సెంటర్లో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు మాదిరిగానే విధులు ముగించుకొని, మేడారం నుండి ద్విచక్ర వాహనంపై పస్రా వెళ్తున్న క్రమంలో వెంగళాపూర్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయింది. బైక్ పై ఉన్న హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య తలకు, ముఖానికి వివిధ శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం వరంగల్ హాస్పటల్ కి తరలించినట్లు తెలిసింది.

అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-ములుగు

టిజిఎస్ ఆర్టీసీ వరంగల్-2 డిపో నుంచి తమిళనాడు రాష్ట్రంలోని ప్రసిద్ధి గాంచిన అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు టిజిఎస్ ఆర్టీసి వరంగల్-2 డిపో నుంచి తెలిపారు. సోమ వారం నాడు డిఎం జ్యోత్స్న మాట్లాడుతూ అరుణాచలం వెళ్లే ప్రయాణికుల భక్తుల సౌకర్యార్థం ఈనెల 20 శుక్రవారం నుంచి 23 సోమవారం వరకు గాను 36 సీట్ల సామర్థ్యం కలిగిన సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.హన్మకొండ నుంచి కాణిపాకం,గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, గిరిప్రదక్షిణ,బీచుపల్లి హనుమాన్ టెంపుల్,గద్వాల జోగులాంబ అమ్మవారి ఆలయం దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం ఉంటుందని అన్నారు. వివ రాలకు 9959226048, 8919937008, 9866832734 నెంబర్లను సంప్రదించాలని ఆమె తెలిపారు.

c m y k